
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States



CORPORATE COMMERCE
College for Practical Exposure
MEC / CEC
B.Com / BBA
Coming soon @ Ameerpet
Beside Sarathi Studios

CA. China Masthan T
www.corporatecommerce.in
94188 66666



సంపుటి : 24 | సంచిక : 70 | ది.13-5-2025 | విజయవాడ | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


# భారత్ కొట్టిన దెబ్బకు పాకిస్థాన్ అతులకుతలం

- పాక్ వేటిని చూసుకుని గర్వించిందో... భారత్ వాటిని దారుణంగా దెబ్బతీసింది: ప్రధాని మోదీ
- జాతిని ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగం
- భారత్ సత్తా ఏంటన్నది పాక్ కు అర్థమైందని వెల్లడి
- భారత్ కొట్టిన దెబ్బకు పాక్ నిరాశా నిస్పృహల్లో కూరుకుపోయిందన్న ప్రధాని
- కనీసం పాక్ యుద్ధవిమానాలు గాల్లోకి ఎగరలేని పరిస్థితి కల్పించామని వివరణ



**న్యూఢిల్లీ ,మే 12 (వార్తాప్రభ) :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారత్–పాకిస్థాన్ వివాదం నేపథ్యంలో నేడు జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా, ఎక్కడ ఉన్నా భారత్ తుదముట్టించి తీరుతుందని స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ తో పాకిస్థాన్ కు మాత్రమే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఉగ్రవాదులు, ఉగ్రవాద సానుభూతిపరులకు భారత్ ఏంచేస్తుందన్నది బాగా అర్థమైందని అన్నారు. భారత రక్షణ దళాల సామర్థ్యం ఏంటన్నది ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్ చవిచూసిందని తెలిపారు.

**పాక్ ప్రయోగించిన డ్రోన్లు, క్షిపణులు మన సరిహద్దులు కూడా దాటలేదు..** రెండున్నర దశాబ్దాలుగా పాకిస్థాన్ లో విచ్చలవిడిగా తిరుగుతున్న ఉగ్రవాద తండాలను భారత్ ఒక్క దెబ్బతో తుడిచిపెట్టేసింది. భారత్ కు వ్యతిరేకంగా పాక్ గడ్డపై నుంచి కుట్రలు పన్నుతున్న ఉగ్రవాద ముఠాల అంతుచూసింది. భారత్ కొట్టిన దెబ్బకు పాకిస్థాన్ నిరాశా నిస్పృహల్లో కూరుకుపోయింది. మన సైన్యం దెబ్బకు పాక్ అచేతనావస్థకు చేరుకుంది. మన దాడులతో దిక్కుతోచని స్థితిలో పడిపోయిన పాక్ చివరికి భారత్ లోని జనావాసాలు, పాఠశాలలపై దాడికి దిగింది. పాక్ ప్రయోగించిన డ్రోన్లు, క్షిపణులు మన సరిహద్దులు కూడా దాటలేదు. సరిహద్దులు దాటకుండానే వాటిని మన గగనతల రక్షణ వ్యవస్థ కూల్చివేసింది. అంతేకాదు, పాక్ రక్షణ వ్యవస్థలను మన మిస్సైళ్లు ఛిన్నాభిన్నం చేశాయి. పాక్ గర్వంగా చెప్పుకునే క్షిపణులు, రక్షణ వ్యవస్థలను భారత్ నిర్వీర్యం చేసింది. పాక్ వైమానిక స్థావరాలు, రాడార్ స్టేషన్లలో భారత క్షిపణులు విధ్వంసం సృష్టించాయి.

**కాల్పుల విరమణకు పాక్ ప్రపంచ దేశాలను వేడుకుంది..** ఉగ్రవాద శిబిరాలపై భారత క్షిపణులు, డ్రోన్లు కచ్చితత్వంతో కూడిన దాడులు చేశాయి. సాంకేతిక యుద్ధంలో భారత్ ఆయుధ సంపత్తిని ప్రదర్శించడమే కాదు, పరిణతితో వ్యవహరించింది. మేడిన్ ఇండియా రక్షణ వ్యవస్థలు ఎంత బలమైనవో, ఎంత శక్తిమంతమైనవో భారత్ ప్రదర్శించింది. కనీసం పాక్ యుద్ధ విమానాలు గాల్లోకి ఎగరలేని పరిస్థితిని భారత్ కల్పించింది. పాక్ మళ్లీ ఎలాంటి దుస్సాహసానికి పాల్పడకుండా భారత్ బుద్ధి చెప్పింది. భారత్ దాడులతో బెంబేలెత్తిపోయిన పాకిస్థాన్... కాల్పుల విరమణకు ప్రపంచం దేశాలను వేడుకుంది. పాక్ డీజీఎంఓ కాల్పుల విరమణ చర్చలకు పరిగెత్తుకుంటూ వచ్చారు. ఇంకోసారి పాక్ ఎలాంటి దుందుడుకు చర్యలకు పాల్పడినా చావుదెబ్బ కొట్టేందుకు భారత్ దళాలు సిద్ధంగా ఉన్నాయి. సర్జికల్ స్ట్రయిక్స్, బాలాకోట్ దాడులు, ఆపరేషన్ సిందూర్... ఉగ్రవాదంపై భారత్ వైఖరిని స్పష్టం చెప్పాయి.

**ఇక భారత్ షరతుల మేరకే చర్చలు ఉంటాయి..** ఈ యుగం యుద్ధాలది కాదు, ఉగ్రవాదానిది అంతకంటే కాదు. కానీ, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఎలాంటి చర్యలు, దాడులకు భారత్ వెనుకాడదన్న స్పష్టమైన సందేశాన్ని ఆపరేషన్ సిందూర్ ద్వారా పంపించాం. ఉగ్రవాదానికి అన్నపానీయాలు అందించే ఎవరినీ భారత్ వదిలిపెట్టదు.పాకిస్థాన్ బతకాలంటే ఉగ్రవాద శిబిరాలను తనంత తానుగా నిర్మూలించాలి. టెర్రరిజం, చర్చలు రెండూ ఏకకాలంలో ఉండవు. ఉగ్రవాదంపై భారత్ షరతుల మేరకే చర్చలు ఉంటాయి. అణ్వాయుధాలను అడ్డుపెట్టుకుని ఉగ్రవాదాన్ని పెంచి ప్రోత్సహిస్తూ పాక్ చేసే బెదిరింపులను ఇక సహించేదిలేదు. అణుశక్తి, అణ్వాయుధాల ఆధారంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తే భారత్ చూస్తూ ఊరుకోదు" అని మోదీ స్పష్టం చేశారు.

# ఏజెన్సీ ప్రాంతాల్లో స్థానిక గిరిజనులకే ఉద్యోగాలు

- ప్రభుత్వ ఉద్యోగాల్లో గిరిజనులకు న్యాయం చేసేందుకే 2000లో జీ.వో నెంబర్ 3 తెచ్చాం
- న్యాయ సమీక్షలో రద్దయిన జీవో నెంబర్ 3ను పునరుద్ధరణకు చర్యలు
- సుప్రీంకోర్టు ఆదేశాలు, మార్గదర్శకాలు పాటిస్తూ గిరిజనులకు న్యాయం చేస్తాం
- 2020లో రద్దయిన జీ.వో నెంబర్ 3 స్థానంలో గిరిజనులకు లబ్దిచేసే నిర్ణయాలపై అధ్యయనం
- గిరిజన సంక్షేమ శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడి



**అమరావతి, మే 12 (వార్తాప్రభ) :** ఏజెన్సీ ప్రాంతాల్లో స్థానిక గిరిజనులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో నూరు శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థానిక గిరిజనులకు 100 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉమ్మడి రాష్ట్రంలో 2000 ఏడాదిలో జీ.వో నెంబర్ 3 తెచ్చామని సిఎం చంద్రబాబు గుర్తు చేశారు. న్యాయ సమీక్షలో రద్దయిన జీవో నెంబర్ 3 పునరుద్ధరణకు తీసుకావల్సిన చర్యలపై అధికారులతో సమీక్ష చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాలు, మార్గదర్శకాలు పాటిస్తూనే... 2020లో రద్దయిన జీ.వో నెంబర్ 3 పునరుద్ధరణకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేయాలని అధికారులను సిఎం ఆదేశించారు. సోమవారం సచివాలయంలో గిరిజన సంక్షేమ శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష చేశారు. ఈ రివ్యూలో గిరిజన సంక్షేమ శాఖ, న్యాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

**గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే సమస్య సంక్లిష్టం :** ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ "1986లో వచ్చిన జీవో ప్రకారం ఏజెన్సీలో స్థానిక గిరిజనులకు టీచర్ పోస్టుల్లో 100 శాతం రిజర్వేషన్లు తెచ్చాం. దీనిపై న్యాయపరమైన చిక్కులు రావడంతో మళ్లీ పెరిగిన మహిళ రిజర్వేషన్ల శాతాన్ని కూడా పరిగణనలోకి తీసుకుని 2000 సంవత్సరంలో జీవో ఎంఎస్ నంబర్ 3 తెచ్చాం. దీన్ని అమలు చేయడం ద్వారా సుమారు 4,626 టీచర్ ఉద్యోగాలు ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు దక్కాయి. అయితే జీవో నెంబర్ 3 పై 2002లో కొందరు కోర్టును ఆశ్రయించగా... వివిధ స్థాయిల్లో విచారణ అనంతరం 2020లో ఈ ఉత్తర్వులను సుప్రీంకోర్టు రద్దు చేసింది. అయితే గత ప్రభుత్వం దీనిపై రివ్యూ పిటిషన్ వేయడంలో తీవ్ర నిర్లక్ష్యం పాటించింది. దీంతో రివ్యూ పిటిషన్ ను కూడా సుప్రీం కోర్టు కొట్టేసింది. ఈ కారణంగా గిరిజనులు జీవో నెంబర్ 3 ద్వారా లభించే లబ్దిని కోల్పోయారు" అని సిఎం అన్నారు.

**చట్టపరమైన అడ్డంకులపై అధ్యయనం :** జీవో నెంబర్ 3 పునరుద్ధణ లేదా అదే తరహా న్యాయం చేసేందుకు గిరిజనులకు ఎన్నికల సమయంలో చంద్రబాబు హామీ ఇచ్చారు. ఈ హామీ మేరకు జీ.వో నెంబర్ 3 రద్దు అనంతర పరిణామాలపై అధికారులతో సీఎం చర్చించారు. గిరిజన ప్రాంతాల్లో జీవో 3 ద్వారా నాడు గిరిజనులకు కలిగిన లబ్దిని పునరుద్ధరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఏజెన్సీలో ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థానిక గిరిజనులకు నూరు శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉన్న అవకాశాల గురించి, చట్టపరంగా ఉన్న వివిధ అనుకూలతలు, అడ్డంకుల గురించి చర్చించారు. జీ.వో నెంబర్ 3 పునరుద్ధరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై గిరిజనుల, గిరిజన సంఘాల నుంచి అభిప్రాయాలు తీసుకోవాలి సిఎం అధికారులకు సూచించారు. ఈ నేపథ్యంలో తిరిగి ఈ ఉత్తర్వుల ద్వారా లభించే లబ్దిని గిరిజనులకు తిరిగి అందించేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని... ఇందులో భాగంగా న్యాయ పరమైన అంశాలు, సుప్రీంకోర్టు తీర్పు, గిరిజన హక్కుల పరిరక్షణకు చేపట్టాల్సిన చర్యలను అధ్యయనం చేయాలని సిఎం అన్నారు.

**ముఖ్యమంత్రి ముందు మూడు ఆప్షన్లు :** జీవో నెంబర్ 3 పునరుద్ధరణపై ప్రస్తుతం ఉన్న మూడు అవకాశాల గురించి అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మొదటి ఆప్షన్‌గా ఏజెన్సీ గిరిజన ప్రాంతాల్లో 100 శాతం రిజర్వేషన్లు స్థానిక గిరిజనులకు కల్పించడం, రెండవ ఆప్షన్‌గా స్థానిక గిరిజనులకు వారి యొక్క జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వడం, మూడవ ఆప్షన్‌గా సుప్రీంకోర్టు సూచించినట్టు 50 శాతం మించకుండా స్థానిక గిరిజనులకే రిజర్వేషన్లు కల్పించి వారి హక్కులను పరిక్షించడం వంటి అవకాశాలను అధికారులు సిఎం దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై సిఎం మాట్లాడుతూ "గిరిజన ప్రాంతాల్లో పూర్తి స్థాయిలో గిరిజనుల హక్కులకు కట్టుబడి ఉన్నామని...ఎన్నికల సమయంలో చెప్పినట్లు జీ.వో నెంబర్ 3 పునరుద్ధరించడం లేదా...అదే స్థాయిలో గిరిజనులకు న్యాయం చేయడానికి కట్టుబడి ఉన్నాం. ఈ విషయంలో జాతీయ స్థాయిలో రాజ్యాంగ, న్యాయ నిపుణులతో కూడా సంప్రదింపులు జరపాలి" అని సిఎం అన్నారు. గిరిజనుల జీవన ప్రమాణాలు పెంచేందుకు...విద్య–వైద్య సదుపాయాలు కల్పిస్తూ, ప్రత్యేక పథకాలు అమలు చేస్తున్నామని సీఎం అన్నారు. వారికి న్యాయం చేసేందుకు ఉన్న ఏ ఒక్క అవకాశాన్ని వదులుకునే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

# జూన్ నెలలో జనాలకు డబ్బే డబ్బు..



**విజయవాడ,మే 12 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వంలో కీలక రోల్ పోషిస్తున్న టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు 2024 ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో రెండు పథకాలకు మరో 30 రోజుల్లో మోక్షం లభించనుంది. అదేవిధంగా మరో కీలక కార్యక్రమానికి కూడా ఆయన ఈ నెలలోనే శ్రీకారం చుట్టనున్నారు. దీంతో జనాల చేతులలోకి దండిగానే సొమ్ములు రానున్నాయని కూటమి పార్టీల నాయకులు చెబుతున్నారు. దీనికి సంబంధించి క్షేత్రస్థాయిలో రంగం కూడా రెడీ అయిందని అంటున్నారు. ఈ కార్యక్రమాల అమలుతో ప్రజల మోముల్లో చిరునవ్వులు కనిపిస్తాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**1) అన్నదాత సుఖీభవ:** ఎన్నికల కు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్‌లో ఇది కీలక పథకం. రైతులకు ఇన్ పుట్ సబ్సిడీగా రూ.20 వేల చొప్పున ఇచ్చే ఈ పథకానికి ఈ నెల 20తో నమోదు కార్యక్రమం పూర్తి కానుంది. ఇప్పటికే అర్హులైన రైతుల నుంచి దరఖాస్తులు తీసుకుని వాటిని అప్‌లోడ్ చేయాలని ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన కలెక్టర్లను పరుగులు పెట్టిస్తోంది. దీంతో ఇప్పటికే చాలా వరకు జిల్లాల్లో ఈ నమోదు కార్యక్రమం వాయు వేగంతో సాగుతోంది. ఈ నెల 20 నాటికి జాబితాలు రెడీ చేసుకుని రాష్ట్ర ప్రభుత్వానికి అందిస్తే.. ఆ వెంటనే లబ్ధిదారులను ఎంపిక చేసి.. పథకాన్ని అందించనున్నారు.

**2) ఎస్సీ కార్పొరేషన్ రుణాలు:** ఇది ఎన్నికల హామీ కాకపోయినా.. గత ప్రభుత్వం విస్మరించి పథకమనే విషయం తెలిసిందే. ఎస్సీ సామాజిక వర్గాలకు ఆర్థిక భరోసా కల్పించే లక్ష్యంతో ఈ పథకాన్ని సీఎం చంద్రబాబు తిరిగి ప్రారంభించారు. దీని కింద ఎస్సీలుగా ఉన్నవారు.. చేతి వృత్తులు, వ్యాపారాలు చేసుకునే దరకాస్తు చేసుకుంటే.. వీరికి గరిష్ఠంగా 5 లక్షల రూపాయల వరకు నిధులు రుణంగా అందిస్తారు. దీనిలో 50 శాతం సబ్సిడీ రూపంలో ప్రభుత్వమే భరించనుంది. దీనికి కూడా.. ఈ నెల 20తోనే లాస్ట్ డేట్. అనంతరం.. జిల్లాల్లో ఎంపిక చేసిన వారికి నిధులు అందనున్నాయి.

**3) తల్లికి వందనం:** ఈ పథకాన్ని జూన్ నుంచి అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. స్కూల్‌కు వెళ్లే ప్రతి బిడ్డకు రూ.15000 చొప్పున ఇచ్చే పథకానికి ఎన్నికలకు ముందు ప్రకటించిన సూపర్ సిక్స్‌లో కీలక పాత్ర ఉంది. దీంతో మహిళల ఓటు బ్యాంకు పూర్తిగా కూటమికే పడిందన్న చర్చకూడా ఉంది. తాజాగా దీనికి సంబంధించిన అర్హుల జాబితాను కూడా.. ఈ నెల 20 కే పూర్తి చేయాలని నిర్ణయించారు. అనంతరం.. వీరిలో పూర్తిస్థాయి అర్హులను ఎంపిక చేసి.. వారికి జూన్ తొలివారంలోనే నిధులు బ్యాంకుల్లో వేయనున్నారు. మొత్తంగా వచ్చే 30 రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల చేతుల్లో సొమ్ములు ఉండనున్నాయి.

# వైద్య రంగంలో నర్సుల సేవలు ప్రశంసనీయం

- అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా పిఠాపురం నియోజకవర్గానికి చెందిన ప్రభుత్వ స్టాఫ్ నర్సులతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ భేటీ
- ప్రశంసనీయ సేవలు అందించిన ఎనిమిది మందికి సత్కారం



**గుంటూరు,మే 12 (వార్తాప్రభ) :** వైద్య రంగంలో నర్సులు అందిస్తున్న సేవలు అనన్య సామాన్యమని, ఫ్లోరెన్స్ నైటింగేల్ స్ఫూర్తితో రోగులకు స్వస్థత కలిగేలా వృత్తికి గౌరవాన్ని తీసుకువస్తున్నారని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కొనియాడారు. నిస్వార్థంగా వారు అందించే సేవలు వెలకట్టలేనివని అన్నారు. నర్సుల చేతి స్పర్శ కూడా రోగిలో మానసిక స్థైర్యాన్ని, సాంత్వన కలిగిస్తుందని తెలిపారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో పని చేస్తున్న స్టాఫ్ నర్సులతో సమావేశం అయ్యారు. నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రశంసనీయ సేవలు అందించిన ఎనిమిది మంది స్టాఫ్ నర్సులను సత్కరించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "విధి నిర్వహణలో ఎంతో మంది రోగుల ప్రాణాలు కాపాడుతున్న నర్సుల సేవలను ఎవరూ మరచిపోరు. మీరు పడే శ్రమ, కష్టం నాకు తెలుసు. కోవిడ్ సమయంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా మీరు విధులు నిర్వర్తించిన విధానం మరువలేం. ఇటీవల సింగపూర్ లో నా కుమారుడు మార్క్ శంకర్ ప్రమాదానికి గురైనప్పుడు ఆసుపత్రిలో ఉన్న సమయంలో అక్కడ నర్సులు చేసిన సేవలు చూసినప్పుడు మరోసారి మీ కష్టం గుర్తుకువచ్చింది. మిమ్మల్ని కలసి మీరు అందించే సేవలు మరచిపోలేనివి అని చెప్పి కృతజ్ఞతలు చెప్పాలనుకున్నాను. అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరిం చుకుని మిమ్మల్ని కలిసే అవకాశం రావడం ఆనందాన్నిచ్చింది. నా దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ దృష్టికి తీసుకువెళ్తామ"ని తెలిపారు.

# రూ,3 కోట్లు ముఖ్యమంత్రి సహాయనిధి అందించిన మంత్రి కొలుసు పార్థసారధి

- కేవలం 9 నెలల్లో 332 మందికి గాను చికిత్స చేయించుకున్న బాధిత కుటుంబాలకు సుమారు రూ,3 కోట్లు అందించిన రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి
- మెరుగైన వైద్యం కోసం రూ.53 లక్షల ఎల్ వో సి మంజూరు.



**నూజివీడు,మే 12 (వార్తాప్రభ) :** అపత్కాలంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో సిఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందని రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. నూజివీడు నియోజకవర్గంలో కేవలం 9 నెలల్లో ముఖ్యమంత్రి సహాయనిది నుండి 332 మందికి గాను 2,46,69,602,కోట్లు అందించినట్లు మంత్రి అన్నారు,304 మందికి 1,94,22,029, కోట్లు, మరియు 28 మందికి గాను ఎల్, ఓ, సి, రూ, 52,47,573,లక్షలు అందించామని తెలిపారు,ఆనారోగ్యంతో బాధపడుతున్నావారి కుటుంబాలకు చికిత్స కోసం ఆర్థికసహాయం కోసం కుటుంబసభ్యులు మంత్రివర్యులు కొలుసు పార్థసారధి గారి దృష్టికి తీసుకురాగా మెరుగైన చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఎల్, ఓ, సి, లు, రూ,52,46,68,602 లక్షల రూపాయల ఎల్ వో సి మంజూరు పత్రాలను కుటుంబ సభ్యులకు అందజేశారు. మరియు వైద్యం చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిది నుండి సుమారు రూ,2 కోట్లు చెక్కులు బాధితులకు అందించమన్నారు, ఈ సందర్భంగా ఎల్ఓసిని మంజూరు చేయించిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథికి,ముఖ్యమంత్రి సహాయ నిధినుండి చెక్కులు అందుకొన్న బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారన్నారు, గత ప్రభుత్వం వైద్యాన్ని పూర్తిగా తుంగలో తొక్కిందని కూటమి ప్రభుత్వం పేదల వైద్యం కోసం వేల కోట్లు ఖర్చు చేస్తుందన్నారు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆధునిక వైద్యపరికరాలు,నిపుణులైన వైద్యులు అందుబాటులో ఉన్నారని పేద ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు,అంతే కాక గతంలో వైద్యం చేయించుకున్న మెడికల్ బిల్స్ ఉంటే ముఖ్యమంత్రి సహాయ నిధినుండి ఆర్థిక సహాయం అందిస్తానని నేరుగా నన్ను కలిసి ఆర్థిక సహాయం పొందవచ్చు అన్నారు, వైద్యం కోసం ఎమర్జెన్సీ సమయంలో నేరుగా నాతో మాట్లాడి ప్రభుత్వం నుండి మెరుగైన వైద్య సేవలు పొందాలని మంత్రి తెలిపారు,ఏ ఒక్క పేదవాడు డబ్బులు లేక మెరుగైన వైద్యానికి దూరం కకూడదనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం వేల కోట్లు వెచ్చించిందని అందరూ సద్వినియోగం చేసుకోవాలని మంత్రి అన్నారు,

# టెస్ట్ క్రికెట్ కు కోహ్లీ గుడ్ బై

**అమరావతి,మే 12 (వార్తాప్రభ) :** టీమిండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ కు గుడ్ బై చెప్పారు. తాజాగా రిటైర్ మెంట్ ప్రకటిస్తూ ఇన్‌స్టాలో భావోద్వేగభరిత పోస్ట్ చేశారు. భారత్ తరపున కోహ్లీ దాదాపు 14 ఏళ్ల పాటు టెస్టులకు ప్రాతినిధ్యం వహించారు. ఇది తనకెంతో గర్వకారణమని కోహ్లీ చెప్పారు. 2011లో వెస్టిండీస్ తో మ్యాచ్ ద్వారా ఆయన టెస్టుల్లో అరంగేట్రం చేశారు. తన కెరీర్ లో కోహ్లీ 123 టెస్టు మ్యాచ్‌లు ఆడి 30 సెంచరీలు, 31 హాఫ్ సెంచరీలతో మొత్తం 9,230 పరుగులు చేశారు. 2025 జనవరి 3న ఆస్ట్రేలియాతో కోహ్లీ చివరి టెస్టు ఆడారు. కాగా, ఇటీవలే రోహిత్ శర్మ కూడా టెస్ట్ క్రికెట్ కు రిటైర్ మెంట్ ప్రకటించడం తెలిసిందే. రోహిత్ రిటైర్ మెంట్ ప్రకటించిన రోజుల వ్యవధిలోనే కోహ్లీ కూడా టెస్ట్ క్రికెట్ నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించడం గమనార్హం.

# కమర్షియల్ టాక్స్ లక్ష్యాలను చేరుకుంది

- ఆటోమేటిక్ నెంబర్ ప్లేట్ల గుర్తింపును విస్తృతంగా వినియోగించాలి
- ట్రైబల్ సొసైటీ ల్లో నిజమైన లబ్ధిదారులను గుర్తించండి
- రిసోర్స్ మొబలైజేషన్ క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్, మే 12 (వార్తాప్రభ) :** గత సంవత్సరంతో పోలిస్తే కమర్షియల్ టాక్స్ శాఖలో మొత్తంగా 6 శాతం ప్రగతి కనిపించింది ఇది ఒక మంచి పరిణామం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన రిసోర్స్ మొబలైజేషన్ క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం జరగగా కమిటీ సభ్యులు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. మార్చి మాసంలో సి ఎస్ టి ,వ్యాట్ ఓవరాల్ గ్రోత్ 600 కోట్ల ఆదాయం లక్ష్యంగా పెట్టుకోగా సుమారు 500 కోట్ల ఆదాయం రాష్ట్ర ఖజానాకు సమకూరింది .. భవిష్యత్తులోనూ పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని డిప్యూటీ సీఎం సంబంధిత అధికారులకు సూచించారు. ఎక్సైజ్ శాఖ ద్వారా ఆదాయం పెంచుకునే క్రమంలో ఎక్కడైనా లీకేజీలు ఉంటే వాటిని గుర్తించి సరి చేయాలని ఆదేశించారు. అపార్ట్మెంట్లు, FLATS విక్రయాల్లో మంచి ప్రగతి కనిపిస్తున్నప్పటికీ వ్యవసాయ భూములు, ఓపెన్ ఫ్లాట్స్ విక్రయాల్లో ఆశించినంత వేగం కనిపించడం లేదు విశ్లేషించి తగిన చర్యలు తీసుకోవాలని మంత్రుల బృందం అధికారులను ఆదేశించింది. రవాణా శాఖలో కొత్తగా తీసుకొచ్చిన ఆటోమేటిక్ నెంబర్ ప్లేట్ రికగ్నైజేషన్ (ANPR) వివిధ శాఖల్లోనూ విస్తృతంగా వినియోగించుకుని, పెద్ద మొత్తంలో తనిఖీలు చేపట్టాలని మంత్రుల బృందం ఆదేశించింది. గిరిజన ప్రాంతాల్లో ఉన్న సొసైటీల ద్వారా ఇసుక అమ్మకాలు జరపాలని, నిజమైన వారిని గుర్తించి ట్రైబల్ సొసైటీ లో సభ్యులుగా చేర్చాలని, గిరిజన సంక్షేమ శాఖ ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించి పకడ్బందీగా అమలు చేసి అసలైన గిరిజనులకు ఆదాయం సమకూరేలా చర్యలు చేపట్టాలని మంత్రుల బృందం ఆదేశించింది. జిల్లా కేంద్రాల్లో ఉన్న విలువైన భూములను గుర్తించి వాటిని సంరక్షించే బాధ్యతలు వెంటనే చేపట్టాలని రెవెన్యూ అధికారులను మంత్రుల బృందం ఆదేశించింది. నిర్మాణం అనుమతుల విషయంలో HMDA వేగం పెంచాలని మంత్రుల బృందం సూచించింది. సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, r &b ప్రిన్సిపల్ సెక్రెటరీ వికాస్ రాజ్, ccla కమిషనర్ నవీన్ మిట్టల్, కమర్షియల్ టాక్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ రిజ్వీ, మైన్స్ అండ్ జియాలజీ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కుమార్, కమర్షియల్ టాక్స్ కమిషనర్ హరిత, ట్రాన్స్పోర్ట్ కమిషనర్ సురేంద్రమోహన్, రిజిస్ట్రేషన్ కమిషనర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి , డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రెటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ప్రతిభా పురస్కార గ్రహీత డా.తురగా



**కాకినాడ,మే 12 (వార్తాప్రభ) :** శ్రీ శ్రీ కళా వేదిక సాహితీ పట్టాభిషేక మహోత్సవాలలో నటుడు, కళాకారులు డా.తురగా సూర్యారావుకు జాతీయ ప్రతిభా పురస్కారం లభించింది. ఏలూరు మహాలక్ష్మి గోపాల స్వామి కళ్యాణ మండపంలో సుమారు 600 మంది పైగా సాంస్కృతిక కార్యక్రమాలు కవిత గోష్టి. నాటక నాటికలు ఏకపాత్రాభినయాలతో అలరించినారు. వివిధ రంగాల వారికి కవిరత్న అక్షరతేజం వివిధరకాల అవార్డ్స్ తో సత్కారం చేశారు. శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ కత్తి మండ ప్రతాప్ కుమార్ జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి అధ్యక్షురాలు జి.ఈశ్వరి భూషణం ప్రధాన కార్యదర్శి డాక్టర్ టి.పార్థ సారథి సారథ్యంలో కాకినాడ కు చెందిన కవి నటులు డాక్టర్ తురగా సూర్యారావుకి అక్షర తేజం జాతీయ ప్రతిభా పురస్కారంతో సత్కారం చేసి మెమెంటో ప్రజెంట్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన వారు పాల్గొన్నారు. కాకినాడ చెందిన పోస్టల్ ఎంప్లాయీస్ పెన్షనర్స్ నాయకులు అభిమానులు పురస్కారం అందుకొన్న సూర్యారావుని అభినందించారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు హాజరైన అధికారులు ప్రజాప్రతినిధులు



**విస్సన్నపేట,మే 12 (వార్తాప్రభ) :** ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ప్రతి ఒక్కరూ జిల్లా కేంద్ర కలెక్టర్ రేటుకు వెళ్లే పని లేకుండా తిరువూరు ఆర్డీవో డివిజన్ పరిధిలో సమస్యల పరిష్కరించేందుకు తరలివచ్చిన జిల్లా కలెక్టర్ లక్ష్మీశా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ప్రజలు భారీగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్( చిన్ని) , ఆర్డిఓ మాధురి, తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు, తిరువూరు ఎమ్మార్వో కే లక్ష్మి, విస్సన్నపేట తాసిల్దార్ లక్ష్మి కళ్యాణి విస్సన్నపేట ఎంపీడీవో చిన్న రాట్నాలు తిరువూరు ఏ కొండూరు గంపలగూడెం విస్సన్నపేట మండల రెవెన్యూ హెల్త్ హౌసింగ్ వ్యవసాయ శాఖ పంచాయతీరాజ్ నరేగా వెలుగు ఎక్సైజ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పందులకు గ్రామంలో నో ఎంట్రీ కాదా ?



**విస్సన్నపేట,మే 12 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో పుట్రెల రోడ్ నందు పందులు అధికంగా సంచరిస్తున్నాయి. గతంలో పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసినప్పుడు రెండు మూడు సార్లు పట్టించి ఇతర ప్రాంతాలకు తరలించిన తిరిగి అవే పందులు ప్రత్యక్షం కావడం పట్ల సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రాఫిక్ తో ఒకరిని పదిమందిగా ఆన్ స్క్రీన్ పై చూపించే విధంగా పందులలో కూడా అవే రూపురేఖలతో ఉన్నాయ లేక పందులు పట్టిన వాళ్లే యజమానులకు ఫోన్లు చేసి వేరొక ప్రాంతంలో వదిలి వెళ్లారా అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగిలిపోతుంది. వర్షాలు పడుతున్న సమయంలో అంటూ రోగాలు ప్రబలే అవకాశం ఉన్నది కనుక గ్రామానికి దూరంగా కుటీరాలు ఏర్పాటు చేసుకునే విధంగా అధికారులు ఆదేశాలు ఇవ్వాలని ప్రజల కోరుతున్నారు.

## చల్లపల్లి ఆర్ఐ కృష్ణ మోహన్ కు మాతృ వియోగం



**ఘంటసాల/అవనిగడ్డ,మే 12 (వార్తాప్రభ) :** ఘంటసాల కరణం గారిగా సుపరిచితులైన ఘంటసాల రాధాకృష్ణమూర్తి సతీమణి ,చల్లపల్లి ఆర్ఐ ఘంటసాల కృష్ణ మెహన్ మాతృమూర్తి ఘంటసాల విజయలక్ష్మి (84) ఆదివారం ఉదయం తుదిశ్వాస విడిచారు. ఆమె మృతి సమాచారం తెలుసుకున్న వివిధ పార్టీల నేతలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘంటసాల గ్రామంలోని ఇంటి వద్ద ఉన్న ఘంటసాల విజయలక్ష్మి భౌతికకాయన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

## ఘనంగా వార్షిక బ్రహ్మోత్సవాలు



**కంకిపాడు,మే 12 (వార్తాప్రభ) :** మండలంలోని కుందేరు గ్రామంలోని శ్రీ వేణుగోపాల ఆంజనేయస్వామి దేవస్థానములో సుమారు నాలుగు రోజు నిర్వహించే వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం నుంచి ఘనంగా ప్రారంభించారు. దీనిలో భాగంగా ఆలయ అర్చకులు అద్దేపల్లి లక్ష్మణాచార్య ఆధ్వర్యంలో అంకురార్పణ, ధ్వజారోహణ నిర్వహించారు, ఆదివారం నిత్య హెూమం, దంపతులు కల్యాణ మహెూత్సవం చేయించారు. సోమవారం స్వామివారి కోసం చక్రస్నానం, సాయంత్రం సమయంలో పురవీధుల్లో ఉత్సవ విగ్రహాలు ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ పర్యవేక్షించారు.

## ఘనంగా జెఎన్టీయూ క్యాంపస్ హాస్పిటల్‌లో అంతర్జాతీయ నర్సుల దినోత్సవం



**కాకినాడ,మే 12 (వార్తాప్రభ) :** అలయన్స్ క్లబ్ కాకినాడ శరవణ ఆధ్వర్యంలో కాకినాడలోని జెఎన్టియూకే క్యాంపస్ హాస్పిటల్‌లో ఆధునిక నర్సింగ్ వ్యవస్థాపకురాలు ఫ్లోరెన్స్ నైటింగేల్ జ్ఞాపకార్థం అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని అర్థవంతమైన వేడుకగా నిర్వహించింది. సంరక్షణ, కరుణ పట్ల ఆమె అచంచలమైన నిబద్ధత ఆధునిక నర్సింగ్‌కు పునాది వేసింది. ప్రపంచవ్యాప్తంగా నర్సులకు స్ఫూర్తినిస్తూనే ఉంది. ముగ్గురు అంకితభావంతో ఉన్న నర్సులు - సిరోమణి బొద్దుకోళ్ల, వసుంధర వాసు, పి. ప్రణతి - వారి అసాధారణ సేవకు గుర్తింపుగా శాలువాలు, దండలు, స్వీట్లు, జ్ఞాపికలతో సత్కరించారు. క్లబ్ అధ్యక్షుడు అలై. యాళ్ళ రత్నారావు సభలో ప్రసంగిస్తూ, నర్సింగ్ సమాజానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రోగ్రామ్ చైర్మన్ అలై. డాక్టర్ డి.వి.వి. 2025 అంతర్జాతీయ నర్సుల దినోత్సవం ఇతివృత్తం "మన నర్సులు. మన భవిష్యత్తు. నర్సులను జాగ్రత్తగా చూసుకోవడం ఆర్థిక వ్యవస్థలను బలోపేతం చేస్తుంది" అని సత్యనారాయణ మాట్లాడారు మరియు నర్సులకు సాధికారత కల్పించడం మరియు మద్దతు ఇవ్వడం మెరుగైన ఆరోగ్య సంరక్షణ మరియు బలమైన సమాజాలకు ఎలా దోహదపడుతుందో నొక్కి చెప్పారు. కోవిడ్-19 సంక్షోభ సమయంలో నర్సులు పోషించిన కీలక పాత్రను మరియు అవసరమైన సమయాల్లో వారి అసమానమైన అంకితభావాన్ని కూడా ఆయన హైలైట్ చేశారు. మాజీ జిల్లా గవర్నర్ అలై. కొవ్వూరి మునిరెడ్డి నర్సులు చూపిన సేవా స్ఫూర్తిపై తన ఆలోచనలను పంచుకున్నారు మరియు నర్సింగ్ సోదరభా వానికి నిరంతర మద్దతును ప్రోత్సహించారు. క్లబ్ ఎక్స్‌టెన్షన్ చైర్మన్ అలై. దిలీప్ కుమార్ సధనాని కూడా ప్రశంసా పదాలు అందించారు. ఈ కార్యక్రమంలో అలై. దమిసిట్టి శ్రీనివాసరావు, అలై. కె. మలది ఈశ్వరి మనోహర్, మలది మున్నాల్ వర్మ, మరియు టి. సత్యనారా యణ వంటి సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు, వీరందరూ నర్సులను సత్కరించడంలో మరియు ఈ సందర్భాన్ని జరుపుకోవడంలో పాల్గొన్నారు.

## ఘంటసాలలో ఘనంగా బౌద్ధ జయంతి వేడుకలు..







**ఘంటసాల/అవనిగడ్డ,మే 12 (వార్తాప్రభ) :** ప్రాచీన బౌద్ధ క్షేత్రం ఘంటసాలకు ఖ్యాతి పెరగాలని మాజీ ఎంపీ కనకమేడల రవీంద్రకుమార్ ఆకాంక్షించారు. సోమవారం ఉదయం ప్రాచీన బౌద్ధ క్షేత్రం ఘంటసాలలో బుద్ధ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభమైనాయి. శయన బుద్ధ విహార్ భవనంలో బౌద్ధ సాహితీ - చారిత్రక సదస్సు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అధ్యక్షతన ఇంచార్జి జిల్లా కలెక్టర్ గీతాంజలి శర్మ ప్రారంభించారు. ముఖ్య అతిథి కనకమేడల రవీంద్ర కుమార్ మాట్లాడుతూ మరుగున పడిన అమరావతికి నూతన ఉత్తేజం ఇచ్చిన కూటమి ప్రభుత్వం ప్రాచీన కాలంలో ప్రాముఖ్యత కలిగిన ఘంటసాలకు వర్తమానంలో ప్రఖ్యాతి తెచ్చేందుకు కృషి చేస్తోందని తెలిపారు. సభాధ్యక్షులు, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ బుద్ధ జయంతి వేడుకలు మళ్ళీ అధికారికంగా నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదములు తెలిపారు. ప్రాచీన రేవు పట్టణం, బౌద్ధ క్షేత్రంగా భాసిల్లిన ఘంటసాల గ్రామ ఖ్యాతి తెలిసిన పర్యాటకులు ఈ ప్రాంత పర్యటనకు వచ్చినప్పుడు బౌద్ధ విజ్ఞాన సంపదకు నిలయంగా ఒక భవనం నిర్మించాలని భావించిన తమకు ఎన్ఆర్ఐ గొర్రెపాటి రంగనాథబాబు కోట్లాది రూపాయలు విలువైన రెండు ఎకరాల స్థలం ప్రభుత్వానికి ఇచ్చారన్నారు. గత టీడీపీ ప్రభుత్వం చేపట్టిన శయన బుద్ధ ప్రాజెక్టు నిర్మాణ పనులు వైసీపీ ప్రభుత్వంలో ముందుకు సాగలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే శయన బుద్ధ విహార్ ప్రాజెక్టు, నాగాయలంక జల క్రీడల శిక్షణ కేంద్రం నిర్మాణ పనులు పట్టాలెక్కించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. జల క్రీడల శిక్షణ కేంద్రం నిర్మాణ పనులు పునః ప్రారంభానికి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ నిధులు కేటాయించి పనులు చేపట్టారని, శయన బుద్ధ విహార్ ప్రాజెక్టు నిర్మాణ పనులు కూడా పునః ప్రారంభించేందుకు జిల్లా కలెక్టర్ తనవంతు సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. ఘంటసాల గ్రామానికి పర్యాటకంగా పూర్వ వైభవం తెచ్చే ఈ ప్రాజెక్టు పనులు పునః ప్రారంభించి వచ్చే ఏడాది బుద్ధ జయంతి నాటికి పూర్తి చేసేందుకు కూటమి ప్రభుత్వం సహకారం అందిస్తుందని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ శయన బుద్ధ ప్రాజెక్టు భవనంలో ప్రాచీన బౌద్ధ శాసనాలు, విగ్రహాలు ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు తెలిపారు. ఆగ్నేయ ఆసియా దేశాలలో అత్యధికముగా కనిపించే శయన ముద్రలో ఉండే గౌతమ బుద్ధుని విగ్రహంతో రూపొందే ఈ ప్రాజెక్టు ఘంటసాల బౌద్ధ ఖ్యాతికి నిలయంగా నిలుస్తుందన్నారు. జేసీ గీతాంజలి శర్మ మాట్లాడుతూ పరిపాలనలో తాను ప్రజలందరికీ న్యాయం చేసేందుకు బుద్ధుడు బోధించిన మధ్యమ మార్గం ఉపకరించిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కృష్ణాజిల్లాలో మంగినపూడి బీచ్, ప్రాచీన బౌద్ధ క్షేత్రం ఘంటసాలలను పర్యాటకంగా అభివృద్ధి చేయాలని కృతనిశ్చయంతో పని చేస్తోందన్నారు. భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ రేగుళ్ల మల్లికార్జునరావు మాట్లాడుతూ అమరావతి బౌద్ధ ప్రాజెక్టు స్థాయిలో గుర్తింపు పొందేలా రూపొందించిన శయన బుద్ధ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయటం ద్వారా ఘంటసాల గ్రామ అభివృద్ధికి బాటలు పడతాయన్నారు. రాష్ట్ర నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ మాట్లాడుతూ ఘంటసాలలో నిరంతరం లభించే శిల్పాలు, శాసనాలు, నాణేలు ఈ ప్రాంత ప్రాచీన ఖ్యాతికి నిదర్శనం అన్నారు. కూటమి ప్రభుత్వం కళలు, సంస్కృతి, చరిత్ర పరిశోధనకు ప్రోత్సాహం అందిస్తోందన్నారు. భారత పురావస్తు సర్వేక్షణ శాసన అధ్యయన విభాగం - మైసూరు సంచాలకులు కె.మునిరత్నం రెడ్డి మాట్లాడుతూ ఇటీవల వెలుగులోకి వచ్చిన బౌద్ధ శాసనాలు అంశంపై ప్రసంగించారు. ఘంటసాల, ధరణి కోట, త్రిపురాంతకం, చేబ్రోలు, చాడ, సిద్ధవటం ఫారెస్ట్, లంకమల్ల ఫారెస్ట్, గుండారం రిజర్వ్ ఫారెస్ట్, అక్కలదేవి గుహలు, తదితర ప్రాంతాల్లో గుర్తించిన బౌద్ధుల కాలం నాటి శిల్పాలు, శా సనాల ద్వారా లభించిన విశేషాలు వివరించారు. కార్యక్రమంలో మెప్మా పీడీ పెనుముడి సాయిబాబు, మండలి వెంకట్రామ్, శీలం అశ్విన్ కుమార్, టీడీపీ మండల అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు, డీసీ చైర్మన్ అయినంపూడి భానుప్రకాష్, టీడీపీ నేత పరిశే చలపతిరావు, బండి పరాత్పరరావు, తహసీల్దార్ విజయ ప్రసాద్, ఎంపీడీఓ డీ.సుబ్బారావు, వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## మాజీ రాష్ట్రపతి బ్రహ్మశ్రీ జ్ఞాని జైల్ సింగ్ జాతీయ అవార్డు అందుకున్న డా. కొల్లూరి !





**పెడన,మే 12 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ (ఏపీజేయు) స్థాపించి ఐదు సంవత్సరములు పూర్తయిన సందర్భంగా ఆదివారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన భారత మాజీ రాష్ట్రపతి జ్ఞాని జైల్ సింగ్ స్మారక జాతీయ అవార్డుల ప్రధానోత్సవం జరిగినది. ఈ కార్యక్రమంలో పెడన పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు అఖిల భారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి (అప్స్) వ్యవస్థాపకులు గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత డా. కొల్లూరి సత్యనారాయణ (చిన్నా) గత నాలుగు దశాబ్దాలు పైగా పెడన పట్టణ మరియు పరిసర ప్రాంత పేద ప్రజలకు తన సొంత నిధులతో అనేక సేవా కార్యక్రమములు నిర్వహించారు. డా. కొల్లూరి అందించిన నిస్వార్థ సేవలను గుర్తించిన ఏపీజేయు వారు జ్ఞాని జైల్ సింగ్ అవార్డును ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వ సలహాదారులు షరీఫ్ ఏపీజేయు వర్కింగ్ ప్రెసిడెంట్ వేణు తదితరులు డా. కొల్లూరిని దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి సర్టిఫికెట్ మెడల్ తో పాటు అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా భారత మాజీ రాష్ట్రపతి జ్ఞాని జైల్ సింగ్ మెమోరియల్ జాతీయ అవార్డు గ్రహీత డా. కొల్లూరి మాట్లాడుతూ నాకు భారత మాజీ రాష్ట్రపతి జ్ఞాని జైల్ సింగ్ అవార్డు రావడానికి సహకరించిన ఏపీజేయు సెలెక్టెడ్ కమిటీ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు డా. కొల్లూరి.

## కుట్టు మిషన్లు పంపిణీ పేరుతో కోట్లు కాజేస్తున్న కూటమి ప్రభుత్వం

**అమలాపురం,మే 12 (వార్తాప్రభ) :** అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం గడియార స్తంభం సెంటర్ వద్ద వైసీపీ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వైసీపీ పార్టీ జిల్లా అధ్యక్షులు చిర్లజగ్గిరెడ్డి మాట్లాడుతూ బీసీ మహిళలకు కూటమి ప్రభుత్వం అందజేస్తున్న కుట్టు మిషన్ల పంపిణీ సందర్భంగా దాదాపు రూ.167 కోట్లు నిధులు కాజేశారని ఆరోపించారు. వైసీపీ పార్టీ బీసీ సెల్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్,ఎమ్మెల్సీలు కుడిపూడి సూర్యనారాయణ రావు,బొమ్మి ఇజ్రాయిల్ జెడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్, వైసీపీ పార్టీ అమలాపురం నియోజకవర్గ పరిశీలకులురాలు జక్కంపూడి విజయలక్ష్మి, నియోజకవర్గాల కో-ఆర్డినేటర్లు పినిపే విశ్వరూప్,గొల్లపల్లి సూర్యారావు,పినిపే శ్రీకాంత్,పిల్లి సూర్య ప్రకాష్ వైసీపీ పార్టీ కోనసీమ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు మట్టపర్తి నాగేంద్ర,వైసీపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాసరావు,పట్టణ అధ్యక్షులు సంసాని బుల్లి నాని, మాజీ ఎంపీ చింత అనురాధ ,ఎంపీపీ కుడిపూడి భాగ్యలక్ష్మి. వైసీపీ నాయకులు గోవ్వాల రాజేష్, విత్తనాల శేఖర్, మోటూరి సత్యం కాపు, నాగ బత్తుల




కొండ, గుత్తుల చిరంజీవి,దాసరి దేవిడ్,ఈతకోట శ్రావణ్ తోరం గౌతమ్,గుమ్మల్ల సురేష్,కట్టోజు రాము,మద్దెంశెట్టి ప్రసాద్ విత్తనాల మూర్తి, గుత్తుల రాజు, యండమూరి శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## రక్షిత మంచినీటి పథకం ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే..



**ఘంటసాల/అవనిగడ్డ,మే 12 (వార్తాప్రభ) :** ఘంటసాల అంబేద్కర్ నగరులో రూ.26 లక్షలతో నిర్మించిన నలభై వేల లీటర్ల సామర్థ్యం కలిగిన రక్షిత మంచినీటి పథకాన్ని మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ముఖ్య అతిధులుగా విచ్చేసి ప్రారంభించారు. రాజ్యసభ సభ్యులుగా ఉన్న సమయంలో ఈ పథకం నిర్మాణానికి నిధులు కేటాయించిన మాజీ రాజ్యసభ సభ్యులు కనకమేడల రవీంద్రకుమారుకు అంబేద్కర్ నగర్ ప్రజలు ధన్యవాదములు తెలిపారు. అతిధులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు, సర్పంచులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జి.కొండూరు లో ఏఎన్ఎం లకు ఘన సన్మానం



**జి.కొండూరు,మే 12 (వార్తాప్రభ) :** వరల్డ్ నర్స్ డే సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు గ్రామపంచాయతీ ఆవరణలో ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఏటుకూరి బసవలింగేశ్వరరావు ఆధ్వర్యంలో జి.కొండూరు గ్రామ సచివాలయంలో ఏఎన్ఎం (ANM) లుగా విధులు నిర్వహిస్తున్న శివ కుమారి, సుజాత లను సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## నంద్యాల యాదవ సంఘం చే యాదవ ప్రముఖులకు సత్కారం..





**నంద్యాల,మే 12 (వార్తాప్రభ) :** ఉమ్మడి కర్నూలు జిల్లాలో కూటమి ప్రభుత్వం యాదవులకు పెద్దపీట వేసింది, గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు వివిధ రకాల బాధ్యతలు బాధ్యతాయుతంగా నిర్వహించినందుకు ప్రభుత్వం గుర్తించి డీసీఎంఎస్ చైర్మన్ గా నియమించిన వై నాగేశ్వరరావు యాదవ్ కి నంద్యాల యాదవ సంఘం తరపున సన్మానం చేయడం జరిగింది. వీరితోపాటు శ్రీశైలం యాదవ అన్న సత్రం ప్రెసిడెంట్ గా ఎన్నికైన గొర్ల సత్యనారాయణ యాదవ్ ను, పాణ్యం మార్కెట్ యార్డ్ చైర్మన్ నియమితులైన అంగజాల గీతా యాదవ్, నంద్యాల మార్కెట్ యార్డ్ డైరెక్టర్ విజయ్ గౌరీ యాదవ్ లు నియమితులైనందుకు వీరిని సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో నంద్యాల యాదవ సంఘ నాయకులు సుద్దుల పార్థసారథి, గొర్ల జయ కుమార్ యాదవ్, వెంకటేశ్వర్లు యాదవ్, విజయ చంద్రుడు యాదవ్ , పృధ్విరాజ్ యాదవ్, డివి సుబ్బయ్య యాదవ్, రామ్మూర్తి యాదవ్, అంగజాల కృష్ణ అండ్ బ్రదర్స్ మొదలగు యాదవ బంధుమిత్రులు ఈ సన్మాన కార్యక్రమాన్ని ఒక పండుగ వాతావరణంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాలోని మంత్రివర్యులు ఎన్ ఎండి ఫారుక్ కి, బీసీ జనార్దన్ రెడ్డి కి, టీజీ భరత్ కి మరియు ఎంపీ బైరెడ్డి శబరి కి, ఎంఎల్ఏ గౌరు చరిత, బుడ్డా రాజశేఖర్ రెడ్డి, భూమా అఖిలప్రియ లకి నంద్యాల యాదవ సంఘం తరపున సంఘ నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది.

## వైభవంగా నరసింహ స్వామి వారి కళ్యాణం



**పెనుగంచిప్రోలు,మే 12 (వార్తాప్రభ) :** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవాలయము నకు దత్తత దేవాలయమైన శ్రీ ధర్మపురి లక్ష్మి నరసింహ దేవాలయం నందు నృసింహ స్వామీ జయంతి సందర్భముగా నరసింహ స్వామీ వారి కళ్యాణం తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం ఆధ్వర్యం లో భక్తులు మధ్య కళ్యాణం వైభవంగా నిర్వహించుట జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఉప కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి బిహేచ్. వి. ఎస్. ఎన్ కిషోర్ కుమార్ మరియు తిరుపతమ్మ అమ్మవారి ధర్మకర్తల మండలి సభ్యులు బెజవాడ శ్రీనివాస రావు వీర్ల రమణ, వీఆర్వో సుదశ్రీ, పీ. నాగ బాబు,పా రాంకుశం రామాచార్యులు వంశీకులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

# సేవా మూర్తులకు శతకోటి వందనాలు

బిజెపి మైనార్టీ మోర్చా నాయకులు ఎం.డి.సలీం. .



**శేరిలింగంపల్లి,మే 12 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హఫీజ్ పేట్ డివిజన్ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్ లో అంతర్జాతీయ నర్సుల దినోత్సవ సందర్భంగా బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ మైనార్టీ మోర్చా నాయకులు ఎండీ.సలీం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్ పాల్గొని డాక్టర్లకు,నర్సులకు సత్కరించారు.వైద్యరంగంలో కీలకమైన నర్సు వృత్తిని అంకిత భావంతో,ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ప్రజల ఆరోగ్య రక్షణలో సేవలందిస్తున్న నర్సులందరికీ శతకోటి కృతజ్ఞత వందనాలు తెలియజేసి వారికి అంతర్జాతీయ నర్సుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే హాస్పిటల్ ను సందర్శించి పలు సమస్యలను గుర్తించి త్రాగునీటి మరియు శానిటేషన్ సమస్యలను పరిష్కరించారు.అలాగే మిగితా సమస్యలను కూడా పరిష్కరిస్తానాని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ అనూష,బీజేపీ జిల్లా నాయకులు బాబు రెడ్డి,పవన్,దేవేందర్ దాస్,రాజ్ దీప్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలి

***- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి***

***ప్రజావాణిలో జోనల్ కమిషనర్ రవి కిరణ్ కు వినతి పత్రం సమర్పించిన ఎమ్మెల్యే, కార్పొరేటర్***



**మల్కాజిగిరి మే 12: (వార్తాప్రభ ప్రతినిధి):** గౌతమ్ నగర్ పరిధిలో పలు కాలనీలలో పెండింగులో ఉన్న అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి మరియు గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవులు సోమవారం జోనల్ కమిషనర్ రవి కిరణ్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ప్రజావాణిలో భాగంగా సోమవారం జూనియర్ కమిషనర్ కార్యాలయంలో కమిషనర్ రవి కిరణ్ ను కలిశారు. ఈ సందర్భంగా మల్కాజ్గిరి సర్కిల్ తో పాటు గౌతమ్ నగర్ డివిజన్లో పలు కాలనీలలో రోడ్లు డ్రైనేజీ తోపాటు ఇతర మౌలిక వసతుల కల్పనకు నిధులు మంజూరు చేయాలని జోనల్ కమిషనర్ రవికిరణ్ కోరారు. సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ నిధులు మంజూరుకు చర్యలు చేపడతారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత రెడ్డి, నాయకులు బద్దం పరశురాం రెడ్డి, జీకే హనుమంతరావు, మేకల రాము యాదవ్ వంశీ ముదిరాజ్, రాజశేఖర్, ప్రభాకర్ తదితరులున్నారు

# అవార్డు మరింత బాధ్యతను పెంచింది.

***దళితుల అభ్యున్నతి కోసం కృషి చేస్తా***

***దళిత రత్న అవార్డు గ్రహీత***

***మల్లారపు శ్రీకాంత్***



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 12: (వార్తాప్రభ ప్రతినిధి)** దళితుల హక్కుల సాధన కోసం వారి అభ్యున్నతి కోసం తనపై మరింత బాధ్యతను పెంచిందని దళిత రత్న అవార్డు గ్రహీత మల్లారపు శ్రీకాంత్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని హైదరాబాదులో జరిగిన ఓ కార్యక్రమంలో కొత్తగూడానికి చెందిన మల్లారపు శ్రీకాంత్ కు దళిత రత్న అవార్డు దక్కింది. అంబేద్కర్ జయంతి ఉత్సవాల చైర్మన్ ఇటుక రాజు చేతుల మీదుగా అవార్డు తీసుకున్న శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో దళితుల హక్కుల సాధన కోసం అహర్నిశలు శ్రమిస్తానని దళితులను సంఘటితం చేసి అలుపెరుగని పోరాటాలు చేస్తామని హామీ ఇచ్చారు. తాను అవార్డు పొందడం పట్ల దళిత సంఘం నాయకులు గుండా రమేష్, మాతంగి సంతోష్, రామిళ్ళ మధు తదితరులు ప్రత్యేకంగా అభినందించారు.

# 310 ఫోన్లు రికవరీ చేసిన సైబరాబాద్ పోలీసులు

**సైదరాబాద్, మే 12: (వార్తాప్రభ ప్రతినిధి)** సైబరాబాద్ క్రైమ్స్ డీసీపీ ఎల్.సీ. నాయక్ మిడియాతో మాట్లాడారు. సైబరాబాద్ పోలీసులు 310 ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేసినట్లు వెల్లడించారు. ఫోన్ థెఫ్ట్ అయినా, మిస్ అయినా వెంటనే సీఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేసుకోవాలి.. సైబరాబాద్ పరిధిలో ఇప్పటివరకు 5400 ఫోన్లు రికవరీ చేసి ఇచ్చాము. ఏడవ విడత లో 310 ఫోన్లు అందజేశాం. సీఈఐఆర్ పోర్టల్ 2023 నుండి అందుబాటులోకీ వచ్చింది.. దీని ద్వారా ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు ఫోన్లు రికవరీ చేసి ఇవ్వడం జరుగుతుంది. ఫోన్ పోయిన వెంటనే స్థానిక పీఎస్ లో ఐఎంఈఐ నెంబర్ బ్లాక్ చేయించాలని అన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 42 శాతం బీసీ రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలి

- కేంద్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లను 9 వ షెడ్యూల్ చేర్చాలి
- బీసీ కులాలు సమ ఆలోచనలు
- గ్రామాలలో బీసీ ఉద్యమం ప్రారంభం
- ఈ నెల 18 న కొల్లాపూర్ నియోజకవర్గం కేంద్రంలో జరిగే రిలే నిరహార దీక్షను విజయవంతం చేయాలి...
- బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్



**నాగర్ కర్నూలు, మే 12: (వార్తాప్రభ ప్రతినిధి)**కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాలు 42 శాతం బీసీ రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా బిజేనేపల్లి మండలం సల్కార్ పేట్ గ్రామంలో బీసీ కులాలు ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ ,42 శాతం బీసీ రిజర్వేషన్ల ఆశయ సాధన సమితి జేఏసీ రాష్ట్ర ముఖ్య నాయకులు శివార్చక విజయ్ కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ 42 శాతం బీసీ రిజర్వేషన్లను అమలుపరిచే వరకు గ్రామాలల్లో ఉద్యమం చేపడుతామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్లో చేర్చాలన్నారు.గ్రామాలలో బీసీ కులాలన్నీ ఏకతాటిపై కొచ్చి నలభై రెండు శాతం రిజర్వేషన్లను అమలు చేసే వరకు పోరాటం చేయాలని బీసీ కులాలకు పిలుపునిచ్చారు. గ్రామాలలో బీసీ కులాలన్నీ సమ ఆలోచనలు చేస్తున్నాయన్నారు. ఈనెల 18వ తేదీన 42 శాతం బీసీ రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కొల్లాపూర్ నియోజకవర్గం కేంద్రంలో బీసీ కులాలతో రిలే నిరాహార దీక్ష చేపడుతున్నామన్నారు.రిలే నిరాహార దీక్షను బీసీ ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ జన చైతన్య వేదిక నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్,మాజీ సర్పంచ్ రాములు, ఆంజనేయులు ముదిరాజ్, శివ వాల్మీకి , మైబుస్ యాదవ్, భగవంతు యాదవ్, శ్రీశైలం, బీసీ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సేవమూర్తులకు సత్కారం





**శేరిలింగంపల్లి,మే 12 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని లింగంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలో గల పద్మ అపార్ట్ మెంట్ నందు అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆధునిక నర్సింగ్ వ్యవస్థాపకురాలు ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటానికి పూలమాల వేసి,క్రొవ్వొత్తి వెలిగించి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆచార్య అధర్ హబీబ్ సిద్దిఖి,స్కూల్ ఆఫ్ మెడికల్ సైన్సెస్,హెచ్.సి.యు,మరియు అతిథులుగా డాక్టర్ బీ.సి. రామన్న సత్యసాయి సేవా సమితుల కన్వీనర్,ఈ.దేవానంద్ యాదవ్ - సోషల్ వర్కర్ లు విచ్చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థవారు మే 12వ తారీఖున ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరము ఒక నినాదంతో నిర్వహిస్తున్నారు.ఈ సంవత్సరము మన నర్సులు - మన భవిష్యత్తు'అనే నినాదంతో నిర్వహిస్తున్నారు.మానవులకు సేవ చేయడానికి భగవంతుడు కల్పించిన అవకాశమే వైద్య రంగం.దీనిలో ప్రధానమైనది నర్సింగ్ వృత్తి.రోగులకు వైద్యులు ఇచ్చే ఔషధము ఎంత ముఖ్యమో,నర్సులు చేసే సేవకూడా అంతే ముఖ్యం అని అన్నారు.ఫ్లోరెన్స్ నైటింగేల్ 1812 మే 12వ తేదీన ఇటలీలో ఒక సంపన్న కుటుంబంలో జన్మించింది.ఆ రోజులలో వైద్యశాలలు శుచి,శుభ్రతలు లేకుండా అధ్వాన్న స్థితులలో ఉండేవి.నైటింగేల్ తన తల్లిదండ్రుల అభీష్టానికి వ్యతిరేకంగా సేవ చేయడానికే నర్సింగ్ వృత్తిని ఎంచుకొని జర్మనీ,ఐర్లాండులలో పనిచేసి అక్కడ వైద్యశాలల పరిస్థితులలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చి మెరుగు పరిచింది. తిరిగి లండను వచ్చి అక్కడి హాస్పటళ్ళలో పరిశుభ్రతకు ప్రాధాన్యతతో పాటు రోగులకు పౌష్టికాహారాన్ని అందించే ఏర్పాటు చేసింది.1854 క్రిమియాలో ఘోర యుద్ధం జరిగింది.తోటి నర్సులను కూడగట్టుకుని ఆ యుద్ధంలో క్షతగాత్రులైన సైనికులకు నిరుపమానమైన సేవలు అందించింది.ఎంతో గుండె నిబ్బరముతో చిమ్మ చీకట్లలో చిరుదీపం వెంట తీసుకొని వెళ్ళి రోగులకు సేవలందించి,వారిలో బ్రతుకుతాము అనే ఆశలు చిగురింపజేసింది.వారి ముఖముపై చిరునవ్వు ఆమె చేతిలోని దీపం లాగా వెలిగేది. రోగులకు కావలసిన మందులు, పరికరాలను పంపమని ఆనాటి ప్రభుత్వానికి అర్జీలు పంపేది. రోగులకు ఆసుపత్రిలో చోటు సరిపోకపోతే అధికారులను ఒప్పించి పాత ఇళ్ళను,పాత భవనాలను ఆసుపత్రులుగా మార్చేది.త్రాగుడుకు డబ్బు ఖర్చు పెట్టకండి.ఆ డబ్బును మీ ఇంటికి పంపితే ఇల్లు గడుస్తుంది కదా'అని రోగులకు హితబోధ చేసేది. గ్రంథాలయాలు,చదువుకునే గదులు అందరికి అందుబాటులో ఉండేటట్లు చూసి అక్షరాస్యతను పెంచింది.ఆమె నోట్స్ ఆన్ హస్పటల్స్,నోట్స్ ఆన్ నర్సింగ్ అనే గ్రంథాలను వ్రాయడమే కాకుండా విక్టోరియా రాణికి అలాగే ప్రభుత్వ అధికారులకు హాస్పిటల్స్ బాగుకొరకు అభ్యర్థనలను పంపేది.నాటినుండి నర్సింగ్ వృత్తికి ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వడం ప్రారంభమయింది.1860 సంవత్సరము జూన్ 24న ట్రైనింగ్ స్కూల్ ఫర్ నర్సెస్ అనే సంస్థను లండనులో స్థాపించింది. ఆమెను మదర్ ఆఫ్ మోడ్రన్ నర్సింగ్ గా గుర్తించారు.ఆవిడ భారతదేశానికి కూడా యితోధిక సేవలందించారు.1859వ సంవత్సరములో విక్టోరియా రాణి ఆరోగ్య సంస్కరణల కొరకు ఒక కమీషనును నియమించింది.ఫ్లోరెన్స్ నైటింగేల్ సూచనలు, సలహాల మేరకు భారతదేశంలో శానిటరీ విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.దాని వలన మరణాల రేటు కూడా గణనీయంగా తగ్గింది.ఫ్లోరెన్స్ నైటింగేల్ మరలా పుట్టి నేటి ప్రభుత్వ ఆసుపత్రుల పరిస్థితులను మెరుగు పరచాలని కోరుకుందాం.సేవానిరతి గల ప్రతి నర్సులోనూ ఆమె కలకాలం జీవించి ఉంటుంది.నర్సులు, రోగులు గుర్తుంచుకోవలసిన ఆదర్శ మూర్తి ఫ్లోరెన్స్ నైటింగేల్ అని అన్నారు.ఆవిడ నర్సింగ్ వృత్తికి చేసిన సేవలకు గుర్తింపుగా ఆవిడ జన్మదినమైన మే 12వ తారీఖునాడు అంతర్జాతీయ నర్సుల దినోత్సవంగా నిర్వహించుకుంటున్నాము.నేటి యువ నర్సులు ఆవిడ జీవితాన్ని ఆదర్శంగా తీసికొని,రోగులకు మరింత మెరుగైన సేవలు అందించాలి" అని కోరారు."కనిపించే దేవుళ్ళు వైద్యులైతే,కాపాడే దేవతలు నర్సులు"అని కొనియాడారు. తదనంతరం నర్సుల చేత ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా మానవసేవే మాధవసేవగా భావించి రోగులపట్ల ప్రేమానురాగాలు చూపిస్తూ వివిధ ప్రభుత్వ వైద్యశాలలలో (నిమ్స్,శేరిలింగంపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,రంగారెడ్డి జిల్లా ఆసుపత్రి కొండాపూర్,ఏరియా ఆసుపత్రి పటాన్ చెరు,ఈ.ఎస్.ఐ ఆసుపత్రి ఆర్.సి పురం,బీహెచ్ఈఎల్ జనరల్ ఆసుపత్రి, హఫీజ్ పేట అర్బన్ హెల్త్ సెంటర్, ప్రభుత్వ బస్తీ దవఖానాలలో,హెచ్.సి.యు హెల్త్ సెంటర్,సి.జి.హెచ్.ఎస్ సరోజినీ దేవి కంటి ఆసుపత్రి, ఉస్మానియా జనరల్ ఆసుపత్రి) సేవలందిస్తున్న సేవామూర్తులైన 80 మంది నర్సులకు ఉత్తమ నర్సు పురస్కారాలను (శాలువ, జ్ఞాపిక,పగడి)లతో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమం ఈ.దేవానంద్ యాదవ్ సౌజన్యంతో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జనార్ధన్,అమ్మయ్య చౌదరి, కొండల్ రెడ్డి,బాలరాజు, విజయలక్ష్మి,నాగమణి,జి.వి రావు,సత్యనారాయణ,ప్రేమ్ సింగ్,జిల్ మల్లేష్,ఖాదర్ మొయినుద్దీన్,శివపామిరెడ్డి, ఇమామ్,పాండు,సాల్మన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

## అభివృద్ధికి మూడు కోట్లు మంజూరు!!

- రామగుండం అభివృద్ధి ప్రథమ లక్ష్యం
- ఫుట్ ఓవర్ బ్రిడ్జి, సిమ్స్ ఎంట్రన్స్ ఆర్చి నిర్మాణం
- రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 12 (వార్తాప్రభ ప్రతినిధి)**రామగుండం నియోజకవర్గం అభివృద్ధికి మూడు కోట్లు మంజూరు కావడం పట్ల ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సంతోషం వ్యక్తం చేశారు. సిమ్స్ కళాశాల నుండి ప్రభుత్వ ఆసుపత్రికి రాజీవ్ రహదారి పైన ఫుట్ ఓవర్ బ్రిడ్జి, కాలేజీ ఎంట్రన్స్ ఆర్చి నిర్మాణం కొరకు మూడు కోట్ల రూపాయలు నిధులు కేటాయించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేసిన నేపథ్యంలో సానుకూల స్పందనతో కేటాయించినట్లు క్యాంపు కార్యాలయం నుంచి వివరాలు వెల్లడించారు. నియోజకవర్గం అభివృద్ధి ప్రథమ లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు.

## బిజెపి పార్టీ పదవుల ప్రకటన!!

- ఉత్తరువు పత్రాలు అందజేసిన జిల్లా అధ్యక్షులు
- పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని సూచించిన కందుల



**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 12 (వార్తాప్రభ ప్రతినిధి)**బిజెపి పార్టీ పదవులకు ముగ్గురుని ఎంపిక చేస్తూ సోమవారం జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి ఒక ప్రకటన చేశారు. ఎన్టీపీసీ మండల బిజెపి అధ్యక్షులుగా మిట్టపల్లి సతీష్ కుమార్, తిలక్ నగర్ మండల బిజెపి అధ్యక్షులుగా ఐత పవన్ కుమార్, 8వ కాలనీ మండల బిజెపి అధ్యక్షులుగా ఆకుల సతీష్ కుమార్ లను ఎంపిక చేస్తూ ఉత్తరువు పత్రాలను అందజేశారు జిల్లా అధ్యక్షులు. పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని రామగుండం బిజెపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి ఎంపికైన వారికి సూచించినారు.

## పౌర్ణమి సందర్భంగా కొండగట్టులో కన్నుల పండువలా గిరి ప్రదక్షిణ

**కొండగట్టు, మే 12 (వార్తాప్రభ ప్రతినిధి):** పౌర్ణమి సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టులో గిరి ప్రదక్షిణ నిర్వహించారు. గిరి ప్రదక్షిణలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. రెండేళ్ల క్రితం చిలుకూరి బాలాజీ శివాలయం అర్చకులు సురేష్ ఆత్మ రామ్ శర్మ ఆధ్వర్యంలో ప్రారంభమైన గిరి ప్రదక్షిణ ప్రతి నెల పౌర్ణమి రోజున నిర్వహిస్తున్నారు. 29వ గిరి ప్రదక్షిణకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా నలుమూలల నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి భక్తులు తరలివచ్చారు. జైశ్రీరామ్, జై హనుమాన్ వీర హనుమాన్ జయజయ హనుమాన్ అంటూ రామనామస్మరణతో కొండగట్టు మారుమ్రోగింది.

# రాష్ట్రంలో ప్రతి ఏడాది నర్సులకు అవార్డులందిస్తాం

***ప్రభుత్వ ఆసుపత్రుల్లో నర్సుల సేవలు అద్వితీయం***

***చిత్తశుద్ధి, అంకితభావం, కరుణ, సేవ ల కలయికే నర్సింగ్ వృత్తి***

***ప్రతి ఒక్కరూ హక్కులతోపాటు బాధ్యతలు తెలుసుకోవాలి***

***రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖా మంత్రిలిసత్య కుమార్ యాదవ్***



**విజయవాడ, మే 12: (వార్తాప్రభ ప్రతినిధి)** చిత్తశుద్ధి, కరుణ, సానుభూతి, మానవత్వం, అంకితభావాలు కలగలిపితేనే నర్సులు అని, ఈ వృత్తిని ఎంచుకున్నందుకు అభినందనలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతి సందర్భంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని సోమవారం తుమ్మలపల్లి కళా క్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ నర్సెస్ మరియు మిడ్‌వైవ్స్ కౌన్సిల్ ఆధ్వర్వంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నర్సింగ్ వృత్తి చాలా పవిత్రమైందని, సేవా భావంతో పనిచేస్తేనే ఆ వృత్తికి న్యాయం చేయగలరని అని అన్నారు. దేశ రక్షణకు సరిహద్దుల్లో సైనికులు ఏవిధంగా పాటుపడతారో నర్సులు కూడా ప్రజల ఆరోగ్యాన్ని రక్షించేందుకు తమ సేవలను ఆవిధంగానే అందిస్తున్నారన్నారు. వైద్య రంగంలో పనిచేస్తున్నవారు సైనికులుకన్నా తక్కువేమీ కాదన్నారు. తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కరోనా సమయంలో వీరు అందించిన సేవలు ప్రతి ఒక్కరూ గుర్తించుకున్నారన్నారు. రోగులకు చిరునవ్వుతో సేవలందించి వారిని చిరునవ్వుతో ఇంటికి పంపించేలా పనిచేయాలన్నారు. తమ పవిత్ర వృత్తికి న్యాయం చేస్తున్నామా లేదా అనేది ఆత్మ విమర్శ చేసుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నర్సుల సేవలు అనితర సాధ్యమైనవని, నర్సులు సంపదను సృష్టిస్తారని దానికి కారణం మనిషి ఆరోగ్యాన్ని సంరక్షించి వారి జీవిత కాలం పెరగడటమేనన్నారు. సమస్యల పట్ల ఉదాసీనంగా ఉంటే ఫిర్యాదులు వస్తాయన్నారు. ప్రజలకు పటిష్టమైన వైద్యం అందించాల్సిన బాధ్యత మంత్రిగా నాపైన, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పైన ఉందన్నారు. అందుకోసమే బడ్జెట్ లో వైద్య రంగానికి రూ. 20 వేల కోట్లు కేటాయించారన్నారు. హక్కుల గురించి మాట్లాడుతున్నపుడు బాధ్యతలను కూడా మర్చిపోకూడదన్నారు. ప్రజలకు మేం జవాబుదారీ కాబట్టి బాధ్యతల నిర్వహణపై ప్రతి ఒక్కరినీ ప్రశ్నిస్తామని, మానవతా దృక్పధంతో కూడా ఆలోచిస్తామన్నారు. నేను బాధ్యతల గురించి మాట్లాడితే నన్నే ప్రశ్నిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం మానవతా దృక్పధంతో పనిచేస్తుందన్నారు. మా స్థాయిలో మేము సమస్యలు పట్ల సానుకూలంగా ఉంటూ, క్షేత్ర స్థాయికి వెళ్లి పరిశీలిస్తున్నా, క్షేత్ర స్థాయికి వెళ్లటంలేదనే విమర్శలు చేస్తున్నారన్నారు. ఇవన్నీ వాస్తవాలు కాదని వారికి కూడా తెలుసుసునన్నారు. ఇటీవల ఒక ఉద్యోగి నన్ను బెదిరిస్తూ నాకు కామెంట్ పెట్టారని, అదే గత ప్రభుత్వం అయితే ఆయన్ను ఉద్యోగం నుంచి తొలగించేదన్నారు. నేను అలా చేయలేదని, కాని మేము అలాంటి వారికి కౌన్సిలింగ్ ఇస్తామన్నారు. ఇటీవల అనంతపురంలో బేబీ మిస్సింగ్ లో మీడియా లో వచ్చిన వార్తలు వల్ల నర్సు మీద చర్యలు తీసుకోవాల్సి వచ్చిందని, నిజం తెలుసుకుని తర్వాత సరిచేసామన్నారు. ఏపీ లో నర్సింగ్ కౌన్సిల్ లో రాష్ట్ర విభజన తరువాత 1,20,000 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. గత ప్రభుత్వం చెప్పిన జీరో వేకెన్సీ పాలసీలో డొల్లతన మేం బయటపెట్టామన్నారు. రాబోయే రోజుల్లో కాంట్రాక్ట్ పద్దతిలో 5,300 నర్సింగ్ ఖాళీలను భర్తీ చేస్తామన్నారు. ప్రతీ సంవత్సరం 2,600 మంది ఇతర దేశాల్లో నర్సింగ్ ఉద్యోగాల కొరకు రిజిష్టర్ చేసుకుంటున్నారన్నారు. ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ తో ఎంవోయూ చేసుకుని 8 విదేశీ భాషలు వారికి నేర్పిస్తామన్నారు. దీనివల్ల మన వాళ్లు విదేశాల్లో కూడా నర్సుల ఉద్యోగాల ద్వారా సేవలు అందించే అవకాశం ఏర్పడుతుందన్నారు. సరైన అర్హత లేని నర్సులు ఎక్కడా ఉండకూడదని ఈ విధంగా వృత్తి నైపుణ్యం లో కూడా శిక్షణను అందిస్తామన్నారు. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న నర్సింగ్ కాలేజీలను గుర్తించి చర్యలు తీసుకుంటామన్నారు. నర్సింగ్ రిజిస్ట్రేషన్ ను ఆన్ లైన్ లో ఇంటి వద్ద నుంచే నమోదు చేసుకునేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వైద్య రంగంలో పని చేసే వారికి కూడా సమస్యలు ఉంటాయని, వారికి కూడా కుటుంబాలు ఉంటాయని గుర్తించాలన్నారు. 11 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల ప్రభుత్వ ఆసుపత్రుల సేవలపై సంతృప్తి సూచీ 40 శాతం నుంచి 75 శాతానికి చేరిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చిన రోగులను నవ్వుతూ ఆహ్వానించి, వైద్యం అందించి, సంతోషంగా పంపించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కిడ్నీ, కాలేయ సంబంధిత వ్యాధులు పెరిగిపోయాయన్నారు. న్యూరాలజీ సమస్యలు కూడా ఎక్కువగా వచ్చాయన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో ఇంకా కాలేజీల్లో సీట్లు పెరుగుతాయన్నారు. విద్యార్థుల రిక్వైర్మెంట్లు నేషనల్ మెడికల్ కౌన్సిల్ దృష్టికి తీసుకెళతామన్నారు. రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా నర్సింగ్ రంగంలో అత్యంత ప్రతిభ కనబర్చిన ఐదుగురు నర్సులకు ఫ్లోరెన్స్ నైటింగేల్ అవార్డులు ఇచ్చామన్నారు.

# ఎడిటోరియల్

## ఇక యూకేలో భారతీయులకు కష్టమే..

బ్రిటన్ ప్రభుత్వం వలసలను తగ్గించడానికి వీసా, వలస చట్టాలలో గణనీయమైన మార్పులు తీసుకురావాలని యోచిస్తోంది. ఈ ప్రతిపాదిత మార్పులు యూకేలో పనిచేయాలని, స్థిరనివాసం పొందాలని ఆశిస్తున్న వేలాది మంది వలసదారులపై, ముఖ్యంగా భారతీయులపై తీవ్ర ప్రభావం చూపనున్నాయి. బ్రిటన్ ప్రధాన మంత్రి కీర్ స్టార్మర్ ప్రభుత్వం ఇటీవల పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన ఇమ్మిగ్రేషన్ శ్వేతపత్రం ఈ మార్పులకు సంబంధించిన వివరాలను వెల్లడించింది.వలస కార్మికుల సంఖ్యను తగ్గించడం, ఇమ్మిగ్రేషన్ వ్యవస్థపై ప్రభుత్వ నియంత్రణను బలోపేతం చేయడం ఈ సంస్కరణల ప్రధాన లక్ష్యాలుగా ప్రభుత్వం పేర్కొంది. బ్రిటన్‌లో పెరుగుతున్న వలస వ్యతిరేక సెంటిమెంట్, రిఫార్మ్ యూకే వంటి పార్టీలకు పెరుగుతున్న ప్రజాదరణ వంటి అంశాలు ఈ కఠినతరం చర్యలకు దారితీశాయి. దేశానికి అర్థవంతమైన సహకారం అందించేవారికి మాత్రమే యూకేలో ఉండేందుకు అనుమతి ఉంటుందని ప్రధానమంత్రి స్టార్మర్ స్పష్టం చేశారు.2024లో యూకే ప్రభుత్వం విదేశీయులకు జారీ చేసిన వర్క్ వీసాల సంఖ్య 2,10,098గా ఉంది. ఇది 2023తో పోలిస్తే 37 శాతం తగ్గుదల. ఈ వర్క్ వీసాలలో అత్యధికంగా పొందినవారు భారతీయులే అయినప్పటికీ, వారి సంఖ్యలో కూడా తగ్గుదల నమోదైంది. 2024 జూన్‌తో ముగిసిన 12 నెలల కాలంలో సుమారు 1,16,000 మంది భారతీయులు పని నిమిత్తం యూకే వెళ్లారు, ఇది 2023లో 1,27,000గా ఉంది. ఈ తగ్గుదల పాక్షికంగా 2024 ప్రారంభంలో ప్రవేశపెట్టిన మునుపటి ప్రభుత్వ నిబంధనల వల్ల సంభవించింది, ఇందులో కేర్ వర్కర్లు తమ కుటుంబ సభ్యులను తీసుకెళ్లడంపై నిషేధం , స్కిల్డ్ వర్కర్లకు కనీస జీతం పరిమితిని పెంచడం వంటివి ఉన్నాయి.సాధారణంగా భారతీయులు వైద్యం, ఐటీ, ఇంజినీరింగ్, విద్య, ఆతిథ్యం, కేటరింగ్, ట్రేడ్ సెక్టార్‌లలో పనిచేసేందుకు వీసాలు పొందుతున్నారు. అయితే, కొత్త నిబంధనలు ఈ రంగాలలోకి వలసదారుల ప్రవేశాన్ని మరింత కష్టతరం చేయనున్నాయి.శ్వేతపత్రంలో ప్రతిపాదించిన ముఖ్యాంశాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి: స్కిల్డ్ వర్కర్ వీసా కోసం దరఖాస్తు చేసుకునేవారు తప్పనిసరిగా కనీసం యూనివర్సిటీ డిగ్రీ కలిగి ఉండాలి. యూకేకు వచ్చే వ్యక్తులు సరైన అర్హత కలిగి ఉన్నారని నిర్ధారించుకోవడం ఈ నిబంధన ఉద్దేశ్యం. స్కిల్డ్ వర్కర్లకు అవసరమైన కనీస జీతం పరిమితి కూడా గణనీయంగా పెరిగింది.

ఆంగ్ల భాషాపరమైన నియమాలను మరింత కఠినతరం చేయనున్నారు. ప్రధాన దరఖాస్తుదారులతో పాటు, వీసా హోల్డర్‌పై ఆధారపడిన వయోజనులు కూడా ప్రాథమిక స్థాయి ఆంగ్ల భాషా నైపుణ్యాలను కలిగి ఉండాలి.

## డాక్టర్ ఎన్టిటిపిఎస్ ఆరోగ్య కేంద్రంలో నిమ్రా దంత వైద్య కళాశాల సేవలు



**ఇబ్రహీంపట్నం, మే 12(వార్తా ప్రభ ప్రతినిధి):** స్థానిక నిమ్రా దంత వైద్య కళాశాల సామాజిక సేవలో భాగంగా డాక్టర్ ఎన్టిటిపిఎస్ కార్మికులకు దంత సేవలను అందుబాటులోకి తెచ్చింది. సోమవారం నుండి డాక్టర్ ఎన్టిటీపిఎస్ ఆరోగ్య కేంద్రంలో ఉచిత ఔట్ పేషెంట్ క్లినిక్ నిర్వహణకు నిమ్రా దంత వైద్య కళాశాల మరియు డాక్టర్ నార్ల తాతారావు థర్మల్ పవర్ స్టేషన్ మధ్య ఒప్పందం కుదిరింది. అందులో భాగంగా ఇక్కడి నుండి ప్రతి సోమవారం నిమ్రా దంత వైద్య కళాశాల సేవలు ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉంటాయి. ఔట్ పేషెంట్ క్లినిక్ ను ఆరోగ్య కేంద్రం డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ సుభాషిణి మరియు నిమ్రా దంత వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సాహిత్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులలో దంత వైద్యం పట్ల అవగాహన పెరిగిందని, మారుతున్న ఆహార అలవాట్ల వల్ల దంత సమస్యలు కూడా పెరిగాయని డాక్టర్ సుభాషిణి అన్నారు. తమ ఆసుపత్రి ప్రాంగణంలో ఉచిత ఓపీ సేవలు అందించడానికి నిమ్రా దంత వైద్య కళాశాల ముందుకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. నిమ్రా దంత వైద్యశాల పాలనాధికారి షేక్ అఫ్జల్, ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ సుజాత, డాక్టర్ ఆయేషా బాను తదితరులు పాల్గొన్నారు.

## సాధనతో ఛేదన



ఆత్మవిశ్వాసమే
గెలుగుకగును వంతెన
నమ్ముకున్న వారిని
చేయరాదు వంచన
విజయాలకవసరం
అహర్నిశలు సాధన
ఆదిలో మానాలి
పనికిరాని వాదన
తగ్గించుకోవాలి
గుండెల్లో వేదన
పెద్దల మాట వినాలి
జీవితాన దీవెన
ఏకాగ్రత ఉండాలి
మేలు లక్ష్య ఛేదన
మంచితనం పండాలి
హృదయాలకు సాంత్వన

**గద్వాల సోమన్న**
,సెల్:9866414580

## న్యూ జనరేషన్ యూనిటీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలోఘనంగా మాతృదినోత్సవం

**విజయవాడ పశ్చిమ మే 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పాతబస్తీలో ని న్యూ జనరేషన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మాతృదినోత్సవం అమ్మ మనసు" పేరుతో అమ్మ ప్రేమ ఆదరణ సేవా సంస్థ వాంబే కాలనీ నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమ సంస్థ అధ్యక్షురాలు కొవ్వాడ అన్నపూర్ణ, న్యూ జనరేషన్ యూనిటీ ఆర్గనైజేషన్ సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి సాయి వినయ్ కుమార్ పాల్గొనగా ముఖ్యఅతిథిగా ప్రముఖ జ్యోతిష్యులు శర్మ పాల్గొని విద్యార్థిని విద్యార్థులు ఆటపాటలతో ఆశ్రమంలో వృద్ధులకు ఆహ్లాదకరంగా అందిస్తూ పిల్లల అనుభవాలను తెలుసుకున్నారు. వారితో మమేకమై వాళ్ళ కష్టాలను వృద్ధాశ్రమంలో గడపాల్సిన పరిస్థితిలను తెలుసుకొని విద్యార్థిని విద్యార్థులు అవగాహన చేసుకుంటూ వారితో మేమున్నాము భరోసా కల్పించారు.సంస్థ విద్యార్థినీ విద్యార్థులు సంస్థ వ్యవస్థాపకులు వృద్ధులను ఆనందాలతో నృత్యాలు చేశారు. అనంతరం ముఖ్య అతిథి శర్మ చేతుల మీదగా



చీరలు అందించి విందుకరమైన భోజనం అందించారు. ఈ కార్యక్రమంలో లోకేష్, బుజ్జి, నాని విద్యార్థి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని తమ పిల్లలకు ఇది ఒక గొప్ప అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారని ప్రశంసించారు.

## విజయవాడ క్రీడా ఖ్యాతిని ప్రపంచానికి చాటాలి

● **విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ పశ్చిమ మే 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ క్రీడా ఖ్యాతిని ప్రపంచానికి చాటాలని, జాతీయ, అంతర్జాతీయ పోటీలలో రాణించిన క్రీడాకారిణి 'చైత్రదీపిక' ను అభినందించి మరిన్ని పతకాలు సాధించాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి ఆర్టిస్టిక్ పోటీల్లో ఎన్నో పతకాలను సాధించిన 'చైత్రదీపిక' ను విజయవాడ మునిసిపల్ కమీషనర్ ధ్యానచంద్ర హెచ్. ఎం సోమవారం ఉదయం ప్రధాన కార్యాలయం లో అభినందించారు.ఉమ్మడి కృష్ణా జిల్లాకు చెందిన ఎన్ఎస్ఎం స్కూల్లో 10వ, తరగతి చదువుతున్న చైత్ర ఇటీవల తైవాన్ లో జరిగిన తైవాన్ ఆర్టిస్టిక్ రోలరు స్కేటింగ్ ఓపెన్ కాపిటిషన్స్ లో చైత్రదీపిక భారత జట్టు కు పలు విభాగాలులో ప్రాతినిత్యం వహించి, పెయిర్ స్కేటింగ్ విభాగం లో బంగారు పతకం, ఇన్ లైన్ విభాగం లో కాంస్య పతకం, కపుల్స్ డాన్స్ విభాగం లో రజత పతకాలు సాధించి, భారతదేశం తరుపున స్కేటింగ్ లో ఆరు దేశాలకు (ఆస్ట్రేలియా, న్యూజీలాండ్, జపాన్, కొరియా, ఇటలీ, సింగపూర్) దీటైన పోటీ యిచ్చి మూడు పతకాలు సాధించి దేశానికి ఏంతో పేరు తీసుకొంచింది. గతంలో చైనా లో జరిగిన 19 వ,ఆసియన్ రోలరు స్కేటింగ్ ఛాంపియన్షిప్ (వరల్డ్ స్కేటింగ్ అసోసియేషన్) లో కూడా భారతదేశం తరుపున ప్రాతినిధ్యం వహించి పెయిర్ స్కేటింగ్ లో బంగారు పతకం సాధించి దేశానికి ఏంతో పేరు తీసుకొంచింది. దక్షిణ కొరియా లో జులై 20 నుంచి 30వ తేదీ వరకు జరిగే 20వ ఏషియన్ రోలరు స్కేటింగ్ ఛాంపియన్షిప్ నకు చైత్రదీపిక ఎంపికైనందుకు విజయవాడ మునిసిపల్ కమీషనర్ ధ్యానచంద్ర గారు చైత్రదీపిక ను అభినందించి దేశానికి భవిషత్ లో మరిఎన్నో పతకాలు సాధించాలని కోరారు.

## "మోకాళ్ళ నొప్పులకు దారి తీసే అధిక బరువు "

**డాక్టర్ పి .సీతారాం ప్రసాద్, ఆర్థోపెడిక్ సర్జన్**



**గుంటూరు టౌన్ మే 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శరీర అధిక బరువు (ఊబకాయం), మధుమేహం ,అధిక రక్తపోట్లతో పాటు మోకాళ్ళ నొప్పులకు దారితీస్తుందని ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్, శ్రీరామ హాస్పిటల్ అధినేత డాక్టర్ పి సీతారాం ప్రసాద్ అన్నారు. ఆదివారం ఉదయం సర్వీస్ హెల్త్ ఆనైజేషన్ హైపర్ టెన్షన్ అండ్ డయాబెటిక్ క్లబ్, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్తంగా ప్రతినెల రెండవ ఆదివారం 2/1 బ్రాడీపేట లోని ఎస్ హెచ్ ఓ మీటింగ్ హాల్లో నిర్వహించే ఉచిత వైద్య శిబిరం- శాస్త్రీయ ఆరోగ్య పరిరక్షణ సభలో డాక్టర్ సీతారాం ప్రసాద్ పాల్గొని ప్రసంగించారు .సభకు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మెడికల్ క్యాంప్స్ చైర్మన్ టి ధనుంజయ రెడ్డి అధ్యక్షత వహించారు. డాక్టర్ సీతారాం ప్రసాద్ ప్రసంగాన్ని కొనసాగిస్తూ గతంలో పోల్చితే ఇప్పుడు మోకాళ్ళ నొప్పులు బాధితులు పెరిగిపోతున్నారన్నారు. జీవన శైలిలో ,ఆహారపు అలవాట్లలో మార్పులే అందుకు కారణం అన్నారు. శరీర బరువు పెరిగిన కొద్దీ మోకాళ్ళపై ఒత్తిడి పెరిగిపోతుందని శరీర బరువు పెరగడంతో పాటు ,నేటి నగర ప్రజలే కాకుండా గ్రామీణ ప్రజల్లో కూడా సిమెంట్ రోడ్లపై మీద నడుస్తున్నారని దీని ప్రభావం కూడా పరోక్షంగా కీళ్లపై పడుతోందన్నారు. ఫలితంగా మోకాళ్ళలోని గుజ్జు అరిగిపోవడం ,పక్కకు తొలగిపోవడం వల్ల ఎముకల మధ్య రాపిడి పెరిగిపోతుందన్నారు. అందువల్ల మోకాళ్ళ వాపు, నొప్పి సంభవిస్తున్నాయన్నారు. అలానే రక్తంలో షుగర్ శాతం అసాధారణంగా ఉండటం వల్ల కండరాలు , వాటిని ఎముకకు లేదా కీళ్లకు అంటిపెట్టుకొని ఉంచే తెండాన్ లు ఇన్ఫ్లమేషన్ కు గురై నొప్పులు రావడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా భుజాలు నొప్పులకు గురికావటం జరుగుతోందన్నారు .దీనిని ఫ్రోజన్ షోల్డర్ అంటారన్నారు. దీనివల్ల భుజాలకదలికలు నియంత్రించబడి ,నొప్పిని కలిగిస్తాయన్నారు .శరీర బరువును అదుపులో ఉంచుకోవడం ,షుగర్ నియంత్రణలో ఉంచుకోవడం ద్వారా కీళ్ల సమస్యలను చాలావరకు నిరోధించవచ్చునన్నారు .నేడు చాలా మందిలో విటమిన్ డి లోపం ఎక్కువగా కనపడుతుందన్నారు .ప్రజలు ఎక్కువగా ఎండలో ఉండకపోవడమే అందుకు కారణమన్నారు. కంప్యూటర్లను , మొబైల్ ఫోన్లను ఎక్కువగావాడే వారిలోనూ ,ఉద్యోగాలు రీత్యా కదలకుండా కూర్చునే వారిలోనూ ఎక్కువగా మెడ నొప్పులు ,నడుం నొప్పి వస్తున్నాయన్నారు . ఆఫీసులలో గంటల తరబడి కూర్చునేవారు తగిన జాగ్రత్తలు, శాస్త్రీయ విధానాలు ,పద్ధతులు తెలుసుకొనిపనిచేసుకోవడం ద్వారా ఆ సమస్యల్ని చాలా వరకు అధికమించవచ్చునన్నారు. సభలో పాల్గొన్న సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు, అధ్యక్షులు డాక్టర్ టి.సేవ కుమార్ మాట్లాడుతూ నేడు ప్రతి ఒక్కరు ఆరోగ్య పరిరక్షణకు కొంత సమయం కెరటాయించక తప్పదన్నారు. వ్యాధుల బారిన పడ్డాక వైద్యునిసంప్రదించడం కంటే ముందు జాగ్రత్తలతో ఆరోగ్య సమస్యలను నిరోధించాలన్నారు .ఫలితంగా ఆర్థిక ,ఆరోగ్య నష్టాలను నిరోధించవచ్చునన్నారు. ఆ లక్ష్యం కోసమే ప్రతినెల రెండవ ఆదివారం ఒక స్పెషలిస్ట్ తో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందన్నారు .ప్రజలు మధుమేహం ,అధిక రక్తపోటు ఊబకాయం బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సభాధ్యక్షులు టి ధనుంజయ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్య పరిరక్షణకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు .ఆహార నియమాలు జీవనశైలిలో మార్పులు మన ఆరోగ్య పరిరక్షణకు ఎంతగానో దోహదపడతాయన్నారు .ఆ లక్ష్యంతోనే తమ సంస్థలు ద్వారాఆరోగ్య పరిరక్షణపై శాస్త్రీ అవగాహన సభలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ మేనేజర్ పి .నిర్మల రాణి ,ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ చల్లా చైతన్య, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి కే .సతీష్ కోశాధికారి టీవీ సాయిరాం, సభ్యులు ఎన్ సాంబశివరావు, ఎం.రామారావు సిహెచ్. శివాజీ ,సిహెచ్ .లక్ష్మి సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు. సభానంతరం డాక్టర్ పి సీతారాం ప్రసాద్ ఎముకలు, కీళ్ల నొప్పుల బాధితులను పరీక్షించి వైద్య సలహాలు అందజేశారు .

## అమ్మ ప్రేమను, దేశ భక్తిని మరచిపోకూడదు...

**అన్నసమారాధన కార్యక్రమంలో కళ్ళే ట్రస్ట్ సభ్యులు.**



**విజయవాడ పశ్చిమ మే 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అమ్మ ప్రేమను, దేశ భక్తిని మరచిపోకూడదని దివంగత కళ్ళే లలిత ట్రస్ట్ సభ్యులు కళ్ళే సీతా మహాలక్ష్మి అన్నారు. అజిత్ సింగ్ నగర్ కళ్ళే లలిత వీధిలో కళ్ళే ట్రస్ట్ ఆధ్వర్యంలో దివంగత కళ్ళే లలిత జ్ఞాపకార్థం అన్నసమారాధన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు కళ్ళే నాగేశ్వరరావు పాల్గొని ఆపరేషన్ సింధూర్ యుద్ధంలో మరణించిన వీర జవాన్లకు నివాళులు అర్పించారు. అనంతరం కళ్ళే లలిత విగ్రహ, చిత్ర పటానికి పూలు వేసి నివాళులర్పించారు.ప్రతి నెల12వ తేదీన కళ్ళే లలిత జ్ఞాపకార్థం కళ్ళే లలిత వీధిలో పేదలకు అన్నసమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు.సుమారు నలభై నెలలు నుండి పేదలకు వివిధ రకాల మాంస, కూరగాయలతో చేసిన రుచికరమైన వంటలను బోజనాలుగా వడ్డిస్తున్నామని అన్నారు.ఈకార్యక్రమంలో తమ కుటుంబ సభ్యులు తనకు ఎంతో ఆధరణగా నిలుస్తున్నారని అన్నారు. అమ్మ జీవించిన సమయంలో తమపై చూపిన ప్రేమను,అమ్మ మరణించినప్పటికి ఆప్రేమను ఇలా పేదలకు అన్నసమరాధన చేయడం ద్వారా ఆ అనుభూతిని చూపిస్తున్నామని ట్రస్ట్ సభ్యులు కళ్ళే సీతా మహాలక్ష్మి అన్నారు.వేసవిలో అత్యంత ప్రియముగా దొరికే మామిడి పండ్లను బోజనాలలో ఇవ్వడం జరిగిందని ట్రస్ట్ సభ్యులు ముప్పూరి హరీష్,గుద్దిటి కిరణ్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్.అశ్విన్జి,ధృవన్ తదితరులు పాల్గొన్నారు.

## .మాతృదినోత్సవం సందర్భంగా మాతృమూర్తులకు ప్రేమవిందు.



**రెడ్డిగూడెం మే 12: (వార్తాప్రభ ప్రతినిధి)** మాతృదినోత్సవం సందర్భంగా "ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ" స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు విజయ్ కుమార్ చాట్ల ఆధ్వర్య ంలో మాతృమూర్తులైన వారికి ప్రేమవిందు జరిగింది. ఈ సందర్భంగా వృద్ధులు తమతమ అభిప్రాయాలను, తమ జీవన విధానాలను ఒకరికొకరు పంచుకున్నారు. కుటుంబ వ్యవస్థలో తల్లులకు ఓర్పు చాలా అవసరం అని వారు తెలిపారు.

## మాల కొండయ్య కు ఘనంగా నివాళులర్పించిన దారపనేని



**కనిగిరి మే 12 వార్తా ప్రభ ప్రతినిధి**కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు పంచాయితీ పోతవరం గ్రామ టిడిపి నాయకులు, ఒంగోలు వెంగమాంబ ఆటో ఫైనాన్స్ అధినేత చెనికల మాలకొండయ్య (చిన్నోడు) ఆకస్మిక మృతి పట్ల కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మాలకొండయ్య మృతి తీరని లోటు అని మాలకొండయ్యకు దారపనేని ఘనంగా నివాళులు అర్పించారు. మాల కొండయ్య సతీమణి, కుమారుడు మనోహర్ కు దారపనేని మనోధైర్యం కల్పించారు. టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు మోరు బోయిన గంగరాజు యాదవ్, గిడ్డయ్య యాదవ్, మోపాడు నీటి సంఘం చైర్మన్ నరసింహారావు యాదవ్, మోహన్ రావు యాదవ్, కొండయ్య యాదవ్, తూర్పు కోడిగుడ్లపాడు మాజీ ఎంపీటీసీ చెనికల పెదమాల కొండయ్య, చిన్న మాల కొండయ్య, కొండయ్య (కరణం) నాగేశ్వరరావు, శ్రీనివాసులు, మానం మల్లికార్జునరావు, తిరివీధి కేశవులు (కర్నూలు) ఖాజా, గోళ్ళ రమణయ్య (వైజాగ్) నూతలపాటి బాలయ్య, మానం నాగమల్లేశ్వరరావు, తోటేందుల వెంకటేశ్వర్లు చెనికల నాగయ్య, సుధాకర్ రెడ్డి, తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

## కృష్ణమ్మ సన్నిధిలో నూతన ఐ ఎఫ్ బి పాయింట్ ప్రారంభం

**ఇక పశ్చిమ నియోజకవర్గ వినియోగదారులకు అందుబాటులో ఐ ఎఫ్ బి పాయింట్**





**విజయవాడ పశ్చిమ మే 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నూతన ఐ ఎఫ్ బి పాయింట్(అధునాతన సాంకేతిక గృహోపకరణాల అడ్డా) ను ఆదివారం విజయవాడ కృష్ణమ్మ సన్నిధి భవానిపురం బ్యాంక్ సెంటర్ లో ప్రోప్రైటర్ మేడి వెంకట్రావు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ప్రారంభించారు. ఇక పశ్చిమ నియోజకవర్గ వినియోగదారులకు ఐ ఎఫ్ బి పాయింట్ అందుబాటులో కి వచ్చినట్టే... ముఖ్యఅతిథిగా ఐ ఎఫ్ బి ఆంధ్రప్రదేశ్ బ్రాంచ్ హెడ్ కే సుధీర్ చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి పూజా కార్యక్రమాన్ని నిర్వహించి నూతన వ్యాపారాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వన్ టౌన్,భవానిపురం,విద్యాధరపురం, గట్టు వెనక, గొల్లపూడి ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఐ ఎఫ్ బి పాయింట్ ను ప్రోప్రైటర్ మేడి వెంకట్రావు ఆధ్వర్యంలో ప్రారంభించడం ఎంతో సంతోషకరంగా ఉందని అన్నారు. అధునాతన సాంకేతిక గృహోపకరణాలు( ఫ్రిడ్జ్ లు, వాషింగ్ మిషన్లు, ఓవెన్లు) మొదలైన గృహౌపకరణాలలో అత్యాధునిక ఉత్పత్తులు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా లభిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజినెస్ ఎగ్జిక్యూటివ్ టి అనిల్ , రిటైల్ హెడ్ జాకీర్ ,కంపెనీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అప్కాస్ కార్మికుల రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరములు పెంచాలి



**విజయవాడ పశ్చిమ మే 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నగరపాలక సంస్థలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు, పార్కు కార్మికులు, ఎన్ఎంఆర్ కార్మికులు, టైం స్కేల్ కార్మికుల రిటైర్మెంట్ వయసు 60 సంవత్సరముల నుండి 62 సంవత్సరములకు పెంపుదల చేయాలని విజయవాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర ని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి బుద్దె రాజా, అధ్యక్షుల ఎస్వీఎస్ చలం, ఎన్.ఎం.ఆర్ యూనియన్ నాయకులు పి.పరశురాం లు మాట్లాడుతూ అంగన్వాడి, ఆశా వర్కర్ల రిటైర్మెంట్ వయస్సును రాష్ట్ర ప్రభుత్వం 60 సంవత్సరముల నుండి 62 సంవత్సరములకు పెంపుదల చేసినదని అన్నారు. అదేవిధంగా పైన తెలిపిన కార్మికులందరికీ కూడా రిటైర్మెంట్ వయసు పెంపుదల చేయవలసిందిగా కోరారు. ఈ కార్మికులందరూ రిటైర్మెంట్ అయితే పీఎఫ్ డబ్బులు తప్ప ఏ విధమైనటువంటి ఇతర సదుపాయాలు పొందరని అన్నారు. వీరి పనే జీవనాధారం కనుక రిటైర్మెంట్ వయసు పెంపుదల చేస్తే మరో రెండు సంవత్సరాలు సంతోషంగా జీవించగలుగుతారని అన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వానికి పైన తెలిపిన కార్మికుల రిటైర్మెంట్ వయసు పెంపుదల చేసేందుకు నగరపాలక సంస్థ ద్వారా విన్నవించాలని కోరారు.

# జనరేటివ్ ఏఐ తో విప్లవాత్మక ప్రగతి

**విజయవాడ పశ్చిమ, మే 12:(వార్తా ప్రభ ప్రతినిధి)**అధునాతన సాంకేతిక వ్యవస్థలో జనరేటివ్ ఏఐ కీలకమైన పాత్ర పోషిస్తుందని, విప్లవాత్మకమైన ప్రగతికి ఈ సాంకేతిక విధానం ఎంతగానో దోహదపడుతుందని టిసిఎస్ (హైదరాబాదు) టాలెంట్ డవలప్మెంట్ విభాగాధిపతి జె.వి.ఆర్.ఎస్. ప్రసాద్ అన్నారు. కె.బి.ఎన్ కళాశాల, కంప్యూటర్ విభాగం ఆధ్వర్యంలో జనరేటివ్ ఏఐ పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యవక్తగా పాల్గొన్న ప్రసాద్ మాట్లాడుతూ వినియోగదారులు అందించే వివిధ రకాల ఇన్‌పుట్‌ల ఆధారంగా కొత్త కంటెంట్‌ను త్వరగా రూపొందించడానికి జనరేటివ్ ఏఐ వీలు కల్పిస్తుందన్నారు. సాంకేతిక పత్రాలను సులభంగా సమీక్షించడంలో, నూతన ఆవిష్కరణలను ప్రతిపాదించడంలో సహాయపడుతుందన్నారు. వైద్య నివేదికల విశ్లేషణ, వ్యాధి గుర్తింపు, చికిత్సా ప్రతిపాదనలు చెయ్యటానికి జనరేటివ్ ఏఐ పరిజ్ఞానం ముఖ్యపాత్ర పోషిస్తుందన్నారు. పాఠ్యపుస్తకాల్లో నేర్చుకుంటున్న అంశాలకు ప్రయోగ అనువర్తనాలను విద్యార్థులు సాధన చెయ్యాలన్నారు. ఎస్ కే పి వి వి హిందూ హైస్కూల్స్ పరిపాలనాధికారి డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ ఏఐ ఆధారిత మార్పులను నిరంతరం అవగాహన చేసుకుంటేనే టెక్నాలజీ రంగంలో ఉన్నతస్థానాలకు చేరుకోవటం సాధ్యమవుతుందన్నారు. కళాశాల





ప్రిన్సిపల్ డాక్టర్ జి. కృష్ణవేణి ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన విభాగం కృషిని ప్రశంసిస్తూ, పరిశ్రమ – విద్యా సంస్థల మధ్య అనుసంధానానికి ఇలాంటి ఇంటరాక్టివ్ సెషన్లు ఎంతో ముఖ్యమని వ్యాఖ్యానించారు. వైస్ ప్రిన్సిపల్ పి.ఎల్. రమేష్, డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, కంప్యూటర్ విభాగాధిపతి పి.రవీంద్ర పాల్గొన్నారు.

## పీఆర్టీయూ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఇర్ఫాన్ పాషా



**ఇబ్రహీంపట్నం, మే 12 (వార్తా ప్రభ ప్రతినిధి):** పీఆర్టీయూ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షుడిగా మహమ్మద్ ఇర్ఫాన్ పాషా నియమితులయ్యారు. ఈ మేరకు పీఆర్టీయూ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ నవాబ్ జానీ, సోలా రాఘవ రాజు సోమవారం నియామక పత్రాన్ని అందజేశారు. మండల పరిధిలోని కాచవరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉర్దూ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఇర్ఫాన్ పాషా ఈ సందర్భంగా మాట్లాడారు. జిల్లాలో పీఆర్టీయూ బలోపేతానికి పాటుపడతానన్నారు. ఇర్ఫాన్ నియామకం పట్ల మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తాతినేని నాగబాబు, మహమ్మద్ బాజని హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

## నిస్వార్థ సమాజ సేవకు నిదర్శనం నర్సులు




**ఇబ్రహీంపట్నం, మే 12(వార్తా ప్రభ ప్రతినిధి):**నర్సులు నిస్వార్థంగా సమాజం సేవకులని ప్రశంసించారు నిమ్రా విద్యాసంస్థల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ తమ్మినైనా నారాయణమూర్తి. అంతర్జాతీయ నర్సింగ్ దినోత్సవాన్ని నిమ్రా నర్సింగ్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నారాయణమూర్తి మాట్లాడుతూ ఫ్లోరెన్స్ నైటింగేల్ సమాజం కొరకు సేవ చేసేందుకు ముందుకు వచ్చి ప్రపంచంలో మొట్టమొదటి నర్సుగా పిలవబడతారని, ఆమె జన్మదినాన్ని పురస్కరించుకుని అంతర్జాతీయ నర్సుల దినోత్సవం నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు. మనిషి పుట్టుక నుండి చావు వరకు ప్రతి ప్రయాణంలో నర్సుల అవసరం ఉంటుందని అన్నారు. సేవా దృక్పథం కలిగిన వారు మాత్రమే నర్సింగ్ వృత్తిని ఎంచుకుంటారని, సమాజానికి ఉపయోగపడే నర్సులుగా నిమ్రా నర్సింగ్ కళాశాల విద్యార్థులు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ కోకిల, అధ్యాపకులు అఖిల్, బుల్లిబాబు, అనూష, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## రుయా ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ



**తిరుపతి: మే 12: (వార్తాప్రభ ప్రతినిధి)**రుయా హాస్పిటల్ లో కొత్తగా నిర్మించిన సిటీ డయాగ్నోస్ సెంటర్ ని కమిషనర్ ఆఫ్ హెల్త్ , ఫ్యామిలీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ, ఏపీ ఎంఎస్ ఐ డి సి వైస్ చైర్మన్ , మేనేజింగ్ డైరెక్టర్, జి.వీర పాండ్యన్ సోమవారము ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైక్రో బయాలజీ, బయో కెమిస్ట్రీ, పెథాలజీ, మరియు ఎంఆర్ఐ, సిటీ, రేడియాలజీ డిపార్ట్మెంట్ విభాగ అధిపతులను పిలిపించి, విభాగాల వారీగా అన్ని గదులను తనిఖీ నిర్వహించారు. అన్ని వసతులు ఉన్నవా లేదా ఇక ఏమైనా కావలసిన వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు.అన్ని విభాగ అధిపతులను ఒక మారు విభాగాలను తనిఖీ చేసుకోమని ఆయన కోరినారు. త్వరలో ఈ సిటీ డయాగ్నెస్టీ సెంటర్ ని ప్రజలకు ఉపయోగంలో తీసుకొని రావాలని , సూచనలు కూడా అందించారు. పేద రోగులకు ఉపయోగకరంగా 24 లి 7 కాలమాన ప్రకారం పేద ప్రజల కు, రోగ నిర్ధారణ పరీక్షల కొరకు, ఈ సెంట్రల్ ల్యాబ్ ను ఉపయోగంలోకి తీసుకొని రావాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో రుయా ఆసుపత్రి అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు సూపరిటెండెంట్ డాక్టర్ జె రాధ, ఎస్ వి వైద్య కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, తిరుపతి జిల్లా వైద్యాధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి ఎస్ ఎన్ మూర్తి, డాక్టర్ మాధవి లత, డాక్టర్ శ్రీధర్, వైద్యులు, వైద్యాధికారులు, ఏపీ ఎం ఎస్ ఐ డి సి ఉన్నతాధికారులు, మరియు ఎస్ వి వైద్య కళాశాల పిఆర్ఓ వీర కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత బస్సు ప్రయాణం ఇంకెప్పుడూ ?

### ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య డిమాండ్

**విజయవాడ పశ్చిమ మే 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మేము అధికారంలోకొస్తే మహిళలకు రాష్ట్రంలో రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేసేందుకు ఉచిత సౌకర్యం కల్పిస్తామని, తెలుగుదేశం, జనసేన,బిజెపి పార్టీల కూటమి సూపర్ సిక్స్ లో భాగంగా రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పొందుపరిచి హామీ ఇవ్వడం, అధికారంలోకి వచ్చి నేడు సుమారు గా సంవత్సరం అవుతున్నప్పటికీ, ఉచిత ప్రయాణం వాయిదాల మీద వాయిదాలు వేసి ఆఖరికి ఉగాది పండుగ నుండి అమలు చేస్తామని ఆ మాట కూడా ఇచ్చి అమలు చేయకపోవడం శోచనీయమని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య (ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ) విజయవాడ నగర ప్రధాన కార్యదర్శి పంచదారుల దుర్గమ్మ అన్నారు. సోమవారం రాష్ట్రంలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరుతూ విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ లోని సిటీ బస్సుల ప్రయాణ ప్రాంగణమందు సిటీ బస్సు ఎక్కి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, దుర్గాంబ మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తాను అని వాగ్దానం చేయడం జరిగిందని దానిలో భాగంగానే మహిళలకు ఉచిత బస్ ఏర్పాటు చేస్తాము అని చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు వాగ్దానం చేయడం జరిగిందని గుర్తు చేశారు. గెలిచి సంవత్సరం అవుతున్న ఇప్పటి వరకు ఈ పథకం అమలు చేయలేదు.మహిళల



ఓట్లతో గెలిచి గద్దె ఎక్కిన తర్వాత ఇచ్చిన వాగ్దానాలు మరిచిపోయారు. ఒకవైపు నిత్యావసర వస్తువులు, కరెంట్ ఛార్జీలు,గ్యాస్ ధరలు ఆకాశాన్ని అంటిన ఈ పరిస్థితులలో ఉచిత బస్ ఏర్పాటు చేస్తే పేద మధ్య తరగతి ప్రజలకు కాస్త ఊరట గా ఉంటుంది. ఒకవైపు తెలంగాణ, చెన్నై రాష్ట్రాలలో ఉచిత బస్ ఇప్పటికే అమలు చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఎందుకు అమలు చేయలేక పోతున్నారు అని ప్రశ్నించారు? ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్ ఏర్పాటు చేయాలి అని లేని పక్షంలో మహిళలు పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని అని అన్నారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు ఓర్సు భారతి, నగర నాయకులు డి. రమణమ్మ,ఎన్ భాగ్య లక్ష్మి, బి. శాంత, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ వైభవం దిశగా రీజినల్ సైన్స్ సెంటర్

### ప్రణాళికలు సిద్ధం చేస్తున్న ఎమ్మెల్యే సుజనా చౌదరి



**విజయవాడ పశ్చిమ మే 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తి పెంపొందించడంతోపాటు యువతలో వైజ్ఞానిక స్ఫూర్తిని కలిగించేందుకు విజయవాడ భవానిపురంలో 2005 నుంచి అందుబాటులో ఉన్న రీజినల్ సైన్స్ సెంటర్ (ప్రాంతీయ విజ్ఞాన కేంద్రం) అభివృద్ధికి ఎమ్మెల్యే సుజనా చౌదరి నడుం బిగించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాస్త్ర మరియు సాంకేతిక పరిజ్ఞాన మండలి ద్వారా నిర్వహించబడుతున్న ఈ విజ్ఞాన కేంద్రంలో క్రమం తప్పకుండా వర్క్ షాప్ లు, విద్యా కార్యక్రమాలు, సైన్స్, ప్లానిటోరియం ప్రదర్శనలు, మరియు గణిత విద్యపై అవగాహన కల్పిస్తున్నారు.ఇటీవల కాలంలో ఈ విజ్ఞాన కేంద్రంలో 34 కొత్త శాస్త్ర ప్రదర్శనలు ఏర్పాటు చేయబడ్డాయి. ఇవి విద్యార్థుల శాస్త్ర అవగాహనను పెంపొందించడానికి పునరుత్పాదక శక్తి, అంతరిక్ష ప్రయాణం, రోబోటిక్స్ వంటి అనేక ఆధునిక అంశాలపై ప్రదర్శనలిస్తున్నాయి. కొత్త ఆవిష్కరణలకు నాంది పలకాలని ప్రణాళికలో భాగంగా త్రీడీ థియేటర్, డిజిటల్ ప్లానిటోరియం, మ్యూజిక్ మరియు లైటింగ్ తో కూడిన వాటర్ ఫౌంటెన్ , సింథటిక్ స్పోర్ట్స్ సైన్స్ ఫెసిలిటీ, యువతలో అంతరిక్షం పట్ల అవగాహన పెంపొందించడానికి అంతరిక్ష ప్రదర్శనలు విద్యార్థులకు ఉపాధ్యాయులకు అందుబాటులోకి తెచ్చే విధంగా కృషి చేస్తున్నారు.ఈ రీజినల్ సైన్స్ సెంటర్ లో పాఠశాల, కళాశాల విద్యార్థులకు , ఉపాధ్యాయులకు అన్ని వయసుల వారికి ఇండోర్ మరియు అవుట్ డోర్ అన్వేషణకు ఆహ్లాదకరంగా, సౌకర్యవంతంగా ఉంటుంది. గత ఏడాదిలో వచ్చిన వరదల వలన సైన్స్ సెంటర్ నిర్వహణకు అంతరాయం కలిగింది.ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ సోమవారం రీజినల్ సైన్స్ సెంటర్ మెంబర్ సెక్రెటరీఅండ్ సీ.ఈ.ఓ ప్రొఫెసర్ కే శరత్ కుమార్ ను కలిశారు. సైన్స్ సెంటర్ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించారు.ఎమ్మెల్యే సుజనా చౌదరి రీజినల్ సైన్స్ సెంటర్ ను అభివృద్ధి చేసి పూర్వవైభవం తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నారని అందుకు తగ్గ ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారని ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ తెలిపారు.

## ఇంద్రకీలాద్రి మాస్టర్ ప్లాన్ అమలుపై సమీక్ష

**విజయవాడ పశ్చిమ మే 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గా మల్లేశ్వరులు కొలువైన ఇంద్రకీలాద్రి క్షేత్రం అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలు, మాస్టర్ ప్లాన్ అమలు గురించి అధికారులతో సోమవారం ఈఓ సీనా నాయక్ సమీక్ష నిర్వహించారు.విజయవాడ పశ్చిమ నియోజకవర్గం శాసన సభ్యులు సుజనా చౌదరి ఆధ్వర్యంలో గతంలో పలుమార్లు సమీక్షలు నిర్వహించగా ఆయన సూచనల మేరకు సోమవారం ఈ ఓ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా డైరెక్టర్ మునిరత్నం రెడ్డి, ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ పాల్గొన్నారు.ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులు , అన్నదానం, ప్రసాదాల పోటు ,ఎలివేటెడ్ క్యూ కాంప్లెక్స్ పనులు, భక్తులకు మౌలిక వసతుల ఏర్పాటు తదితర అంశాలపై చర్చించారు. ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారని విడతలవారీగా పెండింగ్ లో ఉన్న పనులను చేపట్టి వచ్చే విజయదశమి నాటికి పూర్తిచేయాలని నిర్ణయించారని ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ తెలిపారు.ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా డైరెక్టర్ మునిరత్నం రెడ్డి, ఈ ఓ శీనా నాయక్ ఇంజనీరింగ్ నిపుణులతో చర్చించి పలు సూచనలు



చేశారు. సమావేశంలో సిద్దార్ధ కళాశాలల డైరెక్టర్ పాండురంగారావు, దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు కోటేశ్వరరావు, వైకుంఠరావు, రిటైర్డ్ ఎస్ ఈ ఉదయ్ కుమార్, రిటైర్డ్ ఈ ఈ నారాయణమూర్తి, డీ సీ పీ చంద్రబోస్, ఆలయ అధికారులు సిబ్బంది

## ప్రభుత్వ హాస్టల్ లో దోమల నివారణకు స్ప్రేయింగ్



**చేజర్ల మే 12 (వార్తాప్రభ)** ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని చేదర్ల ప్రభుత్వ బాలురు గృహమునందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జిల్లా మలేరియా అధికారి ఆదేశాలతో సోమవారం దోమల నివారణ చర్యలు చేపట్టడం జరిగింది.ఈ దోమల నివారణ చర్యలో బాగంగా ఈ రోజు మాలాతీన్ స్ప్రేయింగ్ చేయడం జరిగినది.ఈ స్ప్రేయింగ్ చేజర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సి హెచ్ ఓ చంద్రయ్య అధ్వర్యంలో చేశారు.ముఖ్యంగా మలేరియా వ్యాధిని అరికట్టేందుకు విద్యార్థుల నిద్రించు సమయములో వారి గదుల్లో బాత్రూమ్ లలో మరియు లెట్రిన్ ల యందు దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సి హెచ్ ప్రమీల ఆశావర్కర్లు వెంకట లక్ష్మీ పెంచలమ్మ పాల్గొన్నారు.

## ఆదూరుపల్లిలో రోడ్డు ఎంక్రోజ్మెంట్ సర్వే ప్రారంభం

**చేజర్ల మే 12 (వార్తాప్రభ)** మండలంలోని ఆదూరుపల్లి గ్రామంలో చేజర్ల మండల తహశీల్దారు బి.మురళి సోమవారం తన సిబ్బందితో కలిసి రోడ్ ఎంక్రోజ్మెంట్ సర్వేను ప్రారంభించారు.రోడ్ సర్వేలో బాగంగా ఆయన పలు రోడ్డులు పరిశీలన చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దారులతో పాటు రెవెన్యూశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## వైశాఖ మాసశుక్ల పక్ష పౌర్ణమి సందర్భంగా శ్రీ కాళీ కృష్ణ భగవాన్ ఆశ్రమంలో ప్రత్యేక పూజలు

### వేలాదిమంది కి అన్న ప్రసాదం వడ్డన





**విజయవాడ పశ్చిమ మే 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ విశ్వావసు నామ సంవత్సర వైశాఖ మాసపక్ష శుక్ల పక్ష పౌర్ణమి సందర్భంగా విజయవాడ మిల్క్ ఫ్యాక్టరీ సమీపంలోని సి వి ఆర్ ప్లై ఓవర్ బ్రిడ్జి పక్కన ఉత్తర దిక్కున ఉన్న శ్రీ కాళీ కృష్ణ భగవాన్ ఆశ్రమం లో రెండు రోజుల గా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. నిర్వాహకులు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ వేడుకల్లో ఆదివారం సాయంత్రం జగన్మాత శ్రీ సీతామహాలక్ష్మి సహిత సద్గురు శ్రీ కాళీ కృష్ణ భగవాన్ ఊరేగింపు అత్యంత భక్తి శ్రద్ధలతో జరిగింది. కాళీ కృష్ణ భగవాన్ ఆశ్రమం నుండి వై వి రావు సర్కిల్ వరకూ ఈ ఊరేగింపు సాగగా ముత్తైదువులు,యువతులు, భక్తులు వందలాది మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.అలాగే సోమవారం కూడా ఉదయం భక్తి భజనలు నిర్వహించారు. సాయంత్రం జగన్మాత శ్రీ సీతామహాలక్ష్మి సమేత రాజయోగి అవతార శ్రీశ్రీశ్రీ నిమ్మల వెంకట సుబ్బారావు సిద్ధి సద్గురు మహారాజాయ వారి కళ్యాణ మహోత్సవం,పూజలు, వ్రతాలు, భజన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మూడు రోజుల పాటుగా జరుగుతున్న ఈ వేడుకలు ఘనంగా జరగడానికి తరలి వస్తున్న భక్తులకు అందరికీ ఈ కార్యక్రమాల రాధ సారథి శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీరాంపురం లో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ.



**రెడ్డిగూడెం మే 12: (వార్తాప్రభ ప్రతినిధి):**రెడ్డిగూడెం మండలం శ్రీరాంపురం లో ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను అర్హులైన చిన్ని వెంకటేశ్వరరావు కి 38700/-,విస్సంపల్లి సుందరావు కి 40350/- నాదెళ్ల చెన్నకేశవరావు,(కేసిబాబు) సర్పంచ్ శ్రీనివాసరరావు అందించారు. ఈ సందర్భం గా చెన్నకేశవ మాట్లాడుతూ మాట్లాడుతూ మా కుటుంబానికి ఆర్థికంగా గణనీయమైన సహాయంగా నిలిచిన ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మాకు చెక్కు అందించినందుకు హృదయపూర్వక కృత్ణతలు తెలియజేస్తున్నాము అని అన్నారు. ఈ సంక్షేమ కార్యక్రమం ద్వారా మా బాధలను తీరుస్తూ, కొత్త ఆశను నింపారు అన్నారు. ముఖ్యమంత్రి కి, మరియు మద్దతుగా నిలిచిన మండల పార్టీ అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి కి తెలుగుదేశం కుటుంబ సభ్యులకు ప్రతి ఒక్కరికి మా మనస్ఫూర్తి ధన్యవాదాలు అని తెలియజేసినారు, ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ రాంబాబు ,చావా భాస్కరరావు దేవిడ్ తిరపతిరావు ,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ జాకీర్ హుస్సేన్ డిగ్రీ కళాశాల పూర్వపు ప్రిన్సిపాల్ మహాబాషా ఇకలేరు



**ఇబ్రహీంపట్నం మే 12(వార్తా ప్రభ ప్రతినిధి):** డాక్టర్ జాకీర్ హుస్సేన్ డిగ్రీ కళాశాల పూర్వపు ప్రిన్సిపాల్, తెలుగు భాషాభిమాని ఎస్.మహా బాషా (70) సోమవారం తెల్లవారుజామున హైదరాబాద్ లో మృతి చెందారు. కొంతకాలం నుంచి ఆయన అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లో చికిత్స పొందుతున్నారు. ఇబ్రహీంపట్నం పరిసర ప్రాంతాల్లో అందరికీ సుపరిచితులైన మహా బాషా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సైన్స్ ప్రాధాన్యతపై జిల్లాలోని అనేక ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. అక్షర భారతి కార్యక్రమంలో ఎంతోమంది వయోజనులకు విద్యను అందించారు. ఎయిడ్స్ నిర్మూలనకు అనేక అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ల ద్వారా మున్సిపాలిటీ, మండల పరిధిలోని గ్రామాల్లో విద్యార్థులతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి వారిలో స్ఫూర్తిని నింపారు. తెలుగు భాష అభివృద్ధికి కృషి చేశారు. మంచి వక్తగా పేరుపొందిన మహా బాషా ఏ వేదిక మీద అయినా దేశమును ప్రేమించుమన్నా.. మంచి అన్నది పెంచుమన్నా.. దేశమంటే మట్టి కాదోయ్.. దేశమంటే మనుషులోయ్!అంటూ ప్రముఖ తెలుగు రచయిత గురజాడ అప్పారావును గుర్తు చేసుకుని తన ప్రసంగాన్ని ప్రారంభించే వారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడిగా పనిచేసిన మహా బాషా సైన్స్ పై విస్తృత ప్రచారం చేశారు.

**మహా బాషా మృతికి పలువురు ప్రముఖుల సంతాపం** మహా బాషా మృతికి పలువురు పట్టణ ప్రముఖులు సంతాపం తెలిపారు. ఆయన మృతి తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని పేర్కొన్నారు. మహా బాషా లేని లోటు తీర్చలేనిదన్నారు. విద్యారంగానికి, తెలుగు భాషా ఉద్యమానికి, జనవిజ్ఞాన వేదిక ఉద్యమానికి తీరని లోటని పేర్కొన్నారు.

# అక్రమంగా మట్టిని తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లు సీజ్...7500 జరిమానా విధించిన తహసిల్దార్...



**కృత్తివెన్ను మే 12: (వార్తాప్రభ ప్రతినిధి)** మండలంలో అక్రమంగా మట్టిని తరలిస్తున్న 5 ట్రాక్టర్లను గుర్తించి వాటిని బంటుమిల్లి తహసీల్దార్ వారి కార్యాలయానికి తరలించి జరిమానా విధించడం జరిగింది. ఈ సందర్భంగా ఒక్కొక్క ట్రాక్టర్ కు 1500 చొప్పున మొత్తం7500 జరిమానాగా విధించడం జరిగిందని తహసీల్దార్ కాగిత పూర్ణచంద్రరావు తెలియజేశారు. ఈ సందర్భంగా బంటుమిల్లి తహసీల్దార్ మాట్లాడుతూ మండలంలో ఎక్కడ కూడా చెరువులకు గాని మట్టి తోలకాలకు గాని ఎలాంటి అనుమతులు లేవని, నిబంధనలను అతిక్రమించి ఎవరైనా మట్టితోలకాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# అభినందనలు తెలిపిన చంద్రుపట్ల తెలుగు తమ్ముళ్లు



**విస్సన్నపేట మే 12: (వార్తాప్రభ ప్రతినిధి)** ఏపీ ఎస్సీ కమిషన్ చైర్మన్ గా రాష్ట్ర మాజీ ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొత్తపల్లి శామ్యూల్ జవహర్ నియామకం కావడంతో ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట మండలం చంద్రుపట్ల తెలుగు తమ్ముళ్లు ఆయనను కలిసి పసిడి రంగుల పట్టు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు వడ్లమూడి మాధవరావు జె సురేంద్రనాథ్ కాకర్ల అప్పారావు టి ప్రసాద్ ఎస్ శివాజీ వి ముత్తయ్య కే వీరరాజు పి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారంలో సంతృప్తి స్థాయిని పెంచాలి

- సమస్యను పరిష్కరించాలనే నిబద్ధత అధికారుల్లో ఉండాలి
- నాణ్యతతో సమస్యను పరిష్కరించినప్పుడే కార్యక్రమానికి సార్ధకత
- అర్జీల పరిష్కారంలో అలసత్వం చూపితే చర్యలు తప్పవు
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.





**తిరువూరు, మే 12: (వార్తాప్రభ ప్రతినిధి)**అర్జీని గడువులోపు పరిష్కరించడం ఎంత ముఖ్యమో.. అర్జీదారుడు పూర్తిస్థాయి సంతృప్తి వ్యక్తం చేసేలా సమస్యకు పరిష్కారం చూపడం అంతకంటే ముఖ్యమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.ప్రతి సోమవారం నిర్వహించే జిల్లాస్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని సోమవారం పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), తిరువూరు స్థానిక శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావులతో కలసి జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. తిరువూరు ఆర్య వైశ్య కళ్యాణ మండపంలో నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా ప్రజలు అర్జీ ద్వారా విన్నవించుకున్న సమస్యకు అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కారం చూపాలన్నారు. అప్పుడే ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న పీజీఆర్ఎస్ కార్యక్రమం అసలు లక్ష్యం నెరవేరుతుందని అన్నారు. అధికారులు అర్జీదారులను వారి కుటుంబ సభ్యులుగా, వారి సమస్యగానే భావించి ప్రతి అర్జీకి సరైన పరిష్కారం చూపాలని అన్నారు. అర్జీని స్వీకరించిన నాటి నుండి నిర్దేశ గడువులోగా దరఖాస్తుదారుడు పూర్తిస్థాయి సంతృప్తి చెందేలా సమస్యను పరిష్కరించే వరకు వివిధ దశల్లో పలు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు.సమస్య పరిష్కార సామర్థ్యం అనేది పాలనపై ప్రజల్లో విశ్వాసం పెంచుతుందని, ప్రతి అర్జీని సానుభూతితో, నిజాయితీగా పారదర్శకత, జవాబుదారీతనంతో పరిష్కరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్య పరిష్కార కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని.. ప్రతి శాఖకు మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు గ్రీవెన్స్ రిడ్రెసల్ అథారిటీగా ఒకరికి బాధ్యతలు అప్పగించడం జరిగిందని, అర్జీని కిందిస్థాయి అధికారికి అప్పగించకుండా గ్రీవెన్స్ రిడ్రెసల్ అధికారే అర్జీదారునితో ఫోన్లో లేదా నేరుగా కలిసి మాట్లాడి, సమస్యను సావధానంగా వినాలన్నారు. అర్జీ వివరాలను పరిశీలించి అవసరమైతే క్షేత్రస్థాయిలో పర్యటించి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం ద్వారా వారిలో సమస్య పరిష్కారమవుతుందనే నమ్మకం కలుగుతుందన్నారు. సున్నిత అంశాల్లో అయితే నేరుగా కలిసి మాట్లాడటం మంచిదని పేర్కొన్నారు. మండలస్థాయిలో ఎంపీడీవో, తహసీల్దార్, ఎస్హెచ్వో తదితర అధికారులు అర్జీల పరిష్కారంలో ప్రత్యక్ష భాగస్వాములు కావాలని స్పష్టం చేశారు. అప్పుడే అర్జీల పరిష్కారంలో నాణ్యతతో పాటు సంతృప్తి స్థాయి పెరుగుతుందని వివరించారు. కిందిస్థాయిలో పరిష్కారానికి వీల్లేని వాటిని సరైనవిధంగా పైస్థాయికి పంపాల్సి ఉంటుందని అన్నారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దని, ఫిర్యాదు వస్తే చర్యలు తప్పవని కలెక్టర్ లక్ష్మీశ హెచ్చరించారు.

**మొత్తం 283 అర్జీలు:**మొత్తం 283 అర్జీలు స్వీకరించగా.. వీటిలో తిరువూరు మండలానికి చెందినవి 146, రెడ్డిగూడెం మండలం నుంచి 7, ఎ.కొండూరు మండలం నుంచి 38, విస్సన్నపేట మండలం నుంచి 47, గంపలగూడెం మండలం నుంచి 45 అర్జీలు ఉన్నాయని వివరించారు.కార్యక్రమంలో తిరువూరు ఆర్డీవో కె.మాధురి, డీఆర్డీఏ పీడీ ఏఎన్వీ నాంచారరావు, గ్రామ,వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, ఏపీ ఆర్గానిక్ ప్రొడక్ట్స్ సర్టిఫికేషన్ అథారిటీ చైర్మన్ ఎస్.దేవదత్తు, ఏసీపీ ఎ.వెంకటేశ్వరరావు, తిరువూరు, గంపలగూడెం, ఎ.కొండూరు, విస్సన్నపేట మండల తహసీల్దార్లు, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ఆలకించారు.. ఆపన్నహస్తం అందించారు..

- దివ్యాంగునికి గంటలోనే ట్రై సైకిల్ పంపిణీ
- ఆనందబాష్పాలతో కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారుడు



**విజయవాడ, మే 12: (వార్తాప్రభ ప్రతినిధి)**దివ్యాంగుని వద్దకే వెళ్ళి సమస్యను ఆలకించి పరిష్కరిస్తానని ఇచ్చిన హామీని గంటలోపే అమలుచేసి దివ్యాంగుని కోరికను నేరవేర్చి మానవత్వాన్ని చాటుకున్న జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ..సోమవారం ఉదయం కలెక్టరేట్ ఆవరణంలో అనుకోని సంఘటన జరిగింది. అగ్ని ప్రమాదాలు జరిగే సమయంలో పౌరులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఎలా ఉండాలి అనే అంశంపై నిర్వహించిన మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని ముగించుకుని తిరువూరు పర్యటనకు బయలుదేరుతున్న సమయంలో జిల్లా కలెక్టర్ లక్ష్మీశ చూపులు తనవైపు దీనంగా చూస్తున్న దివ్యాంగునిపై పడ్డాయి.. ఆయనకు రెండు కాళ్లు పనిచేసే స్థితిలో లేవు. కలెక్టర్ వద్దకు నేరుగా వచ్చి సమస్యనూ చెప్పుకోలేని దీనస్థితి. దీంతో కలెక్టరే స్వయంగా దివ్యాంగుడు కూర్చున్న చోటికి వెళ్లారు. మోకాళ్ళపై కూర్చున్నారు. ఆశగా చూస్తున్న దివ్యాంగుడిని చిరునవ్వుతో పలకరించి, ఎక్కడి నుంచి వచ్చారు... ఏమిటి పరిస్థితి.. ఎందుకోసం వచ్చారు అని అడిగారు. కలెక్టర్ ప్రశ్నలు విన్న దివ్యాంగుడు కన్నీటి పర్యంతమయ్యాడు. విజయవాడ పటమట 10వ డివిజన్‌కు చెందిన గద్దె తంబి తన చేతిలో ఉన్న ఆధార్ కార్డు, తన వికలాంగత్వాన్ని నిర్ధారణ చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రి ఇచ్చిన ధ్రువీకరణ పత్రం కలెక్టర్‌కు చూపిస్తూ తనకు ఉపాధి ఏమీ లేదని, నడవలేని స్థితిలో ఉన్నానని తనకు ట్రై సైకిల్ సమకూరిస్తే దాంతో జీవిస్తానని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ను అభ్యర్థించారు. కలెక్టర్ ఆ వికలాంగుడు ఇచ్చిన పత్రాలను పరిశీలించి, తప్పకుండా సమస్యను ఈరోజే పరిష్కరిస్తానని ఆధైర్య పడవద్దని ధైర్యంతో బ్రతుకు బాటలో ముందుకు వెళ్ళాలని భుజంతట్టి తిరువూరు పర్యటనకు బయలుదేరారు. వెంటనే దివ్యాంగుడు కోరిన విధంగా మూడు చక్రాల వాహనాన్ని తక్షణం సమకూర్చాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. దివ్యాంగుని విజ్ఞప్తిపై ప్రత్యేక శ్రద్ధపెట్టిన జిల్లా కలెక్టర్.. మార్గమధ్యంలో దివ్యాంగునికి మూడు చక్రాల వాహనం సమకూర్చడంపై జిల్లా రెవెన్యూ అధికారి దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులను ఆరా తీయడంతో సరిగ్గా గంటలోనే దివ్యాంగ సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు కామరాజు మూడు చక్రాల వాహనాన్ని సమకూర్చగా.. జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మీనరసింహం గద్దె తంబికి అందజేశారు. ఒక దివ్యాంగుడు తనకు దారి చూపాలని దీనంగా అడిగిన అభ్యర్థన కలెక్టర్ గుండెల్ని పిండేసింది. ఇటువంటి వారికి చేసే సేవ విధి నిర్వహణలో భాగమే అయినా.. మానవత్వంతో స్పందించే గుండె కూడా ఉండాలి కదా. సరిగ్గా అటువంటి హృదయం కలిగిన కలెక్టర్‌కు మూడు చక్రాల వాహనం పొందిన వికలాంగుడు గద్దె తంబి ఆనందబాష్పాలతో కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ తోనే పేదలకు మేలు బొడ్డు నోబుల్.



**కైకలూరు మే 12 (వార్తా ప్రభ)** కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు మేలు కైకలూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బొడ్డు నోబుల్ సోమవారం కైకలూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బొడ్డు నోబుల్ ఆధ్వర్యంలో కైకలూరు నియోజకవర్గ కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏలూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజనాల రామ్మోహన్ రావు పాల్గొన్నారు. రాజనాల మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తోనే సమన్యాయం జరుగుతుందని అలాగే 2029 లో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవ్వడం రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ షర్మిల అవడం నూటికి నూరు శాతం జరుగుతుందని దానికి తగ్గట్లుగా మనందరం కష్టపడాలని ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు.నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బొడ్డు నోబుల్ మాట్లాడుతూ ఇప్పుడున్న ప్రభుత్వం సూపర్ సిక్స్ అని అబద్ధాలు చెప్పిందని అలాగే ఎలక్షన్ ముందు మహిళలకు ఉచిత బస్సు అని ప్రకటించి ఇప్పటికీ దాన్ని అమలు పరచలేదని ఇప్పుడున్న ప్రభుత్వం కేవలం మాటల ప్రభుత్వం అని పేదలకు మంచి జరగాలంటే రాష్ట్రంలో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండాలని, కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ తో సంబంధం లేకుండా ఎప్పుడు ప్రజల పక్షాన పోరాడుతుందని తెలిపారు. పేదలకు మంచి జరగాలంటే ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అది సాధ్యమని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలో తీసుకురావడానికి మన అందరం కష్టపడాలని గ్రామస్థాయిలో, మండల స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని ఇప్పటికీ, ఎప్పటికీ పేదల గుండెల్లో ఉండే రాజకీయ పార్టీ ఏదైనా ఉంది అంటే అది కాంగ్రెస్ పార్టీ అని ప్రస్తుతం ఉన్న పార్టీలు చెప్పిన అబద్ధాలతో మోసపోయిన ప్రజల్ని చైతన్య పరచాలని దానికి తగ్గట్లుగా కార్యకర్తలు ప్రజలతో మమేకం అవ్వాలని పిలుపునిచ్చారు. అలాగే నాలుగు మండలాల అధ్యక్షులు నియమించి నియామక పత్రాలను అందించారు.ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా సెక్రెటరీ కె ఎస్ ఎన్ మూర్తి, జాయింట్ సెక్రెటరీ సుబ్రహ్మణ్యం, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు ఆచవరం సర్పంచ్ కట్ట నాగరాజ్ గౌడ్, కైకలూరు మండల అధ్యక్షులు కోయలగడ్డ పుల్లయ్య, కలిదిండి మండల అధ్యక్షులు ఇదా పద్మారావు, మండవల్లి మండల అధ్యక్షులు కృష్ణ, ముదినేపల్లి మండల అధ్యక్షులు గొల్ల రాజ్ కుమార్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు ప్రకాష్ రావు ఇంటూరి, కలిదిండి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సామెల్ రాజ్, కలిదిండి మండలం మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు జక్కుల కుమారి,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహద పడతాయి

-ఎమ్మెల్యే కృష్ణప్రసాదు

మైలవరంలో వసంత సమ్మర్ కబడ్డీ టోర్నమెంట్-2025 ప్రారంభం

పోటీలను ప్రారంభించిన ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)





**మైలవరం:మే 12: (వార్తాప్రభ ప్రతినిధి)**మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహద పడతాయని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు అన్నారు.స్థానిక లకిరెడ్డి హనిమిరెడ్డి స్టేడియంలో మైలవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వసంత సమ్మర్ కబడ్డీ టోర్నమెంట్-2025 ను విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు, తిరువూరు ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాసరావు లతో కలిసి సోమవారం సాయంత్రం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ చిన్ని, ఎమ్మెల్యే కృష్ణప్రసాదు పోటీలకు విచ్చేసిన క్రీడాకారులను అభినందించారు.అనంతరం వారు మాట్లాడుతూప్రతిభ గల క్రీడాకారులకు తమ ప్రోత్సాహం ఎప్పుడూ ఉంటుందన్నారు. కూటమి ప్రభుత్వం కూడా క్రీడల నిర్వహణకు పెద్దపీట వేస్తోందన్నారు.అమరావతి రాజధాని అభివృద్ధిలో భాగంగా సీఎం చంద్రబాబు మన మైలవరం నియోజకవర్గంలో స్పోర్ట్స్ సిటీ, యూనివర్సిటీ ఏర్పాటుకు కృషి చేస్తున్నారన్నారు. స్పోర్ట్స్ హబ్ గా మైలవరం నియోజకవర్గం విరజిల్లుతుందన్నా రు. ఏసీఏ అధ్యక్షునిగా సేవలందిస్తున్న ఎంపీ చిన్ని మన ప్రాంత అభివృద్ధి పై కూడా ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని ఎమ్మెల్యే వసంత అన్నారు. కబడ్డీ గవర్నమెంట్ మొదటి రోజు జి.కొండూరు మండల పరిధిలోని చెవుటూరు, కుంటముక్కల గ్రామాల జట్లు మధ్య జరిగిన తొలి మ్యాచ్ ని ప్రజాప్రతినిధు లు తిలకించారు.ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ),స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ రాగి సుబ్బారావు కు ఘన నివాళి





**గుంటూరు, మే 12: (వార్తాప్రభ ప్రతినిధి)**ప్రముఖ కార్మిక నాయకుడు విప్లవ కమ్యూనిస్టు నేత కామ్రేడ్ రాగి సుబ్బారావు ప్రథమ వర్ధంతి సందర్భంగా సోమవారం ఉదయం గుంటూరు బ్రాడీపేట లోని కొరటాల భవన్లో జరిగిన సభలో పలువురు నేతలు ఘనంగా నివాళులర్పించారు. నిజాయితీకి నిబద్ధతకు నిలువెత్తు రూపంగా నిలిచిన కామ్రేడ్స్ సుబ్బారావు లేని లోటు పూడ్చలేనిదని వక్తలు కొనియాడారు. సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శిఎన్.విష్ణు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఇఫ్టూ ప్రసాద్, ఏఐకెఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు, విరసం రాష్ట్ర నాయకులు సి.ఎస్.ఆర్. ప్రసాద్, నాగార్జున యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ అబ్దుల్ నూర్ బాషా, సిపిఐ ఎంఎల్ నాయకులు ముప్పాళ్ళ భార్గవ శ్రీ, సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ పొలిట్ బ్యూరో సభ్యుడుమన్నవ హరిప్రసాద్, ప్రజా పోరు నాయకులు పాటిబండ్ల కోటేశ్వరరావు, ప్రముఖ పౌర హక్కుల న్యాయవాది పిచ్చుకా శ్రీనివాస్, ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగాభవాని, పౌర హక్కుల నాయకుడు సి భాస్కరరావు, న్యాయవాది, సామాజిక కార్యకర్త శిఖా సురేష్, లెక్చరర్ జి శ్రీనివాస్, మేకల ప్రసాద్, వేల్పూరి నరసింహారావు, రాగి శ్రీను, చెరుకూరి సత్యనారాయణ, రమేష్ పట్నాయక్తదితరులు కామ్రేడ్ సుబ్బారావు త్యాగనిరతిని, కార్మిక ప్రజా ఉద్యమాలలో ఆయన కృషిని వివరిస్తూ అంజలి ఘటించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ రాగి సుబ్బారావు పై పలువురు సహచర నాయకులు, కార్యకర్తల వ్యాసాలతో కూడిన పుస్తకాన్ని ఆయన సతీమణి ధనమ్మ ఆవిష్కరించారు. కామ్రేడ్ సుబ్బారావుతో గల తమ అనుబంధాన్ని వక్తలు గుర్తు చేసుకున్నారు. పెరుగుతున్న ఫాసిస్టు అణచివేత నేపథ్యంలో విప్లవ కారుల ఐక్యత నేటి ఆవశ్యకత అనివార్యం అన్నారు. ప్రభుత్వం మావోయిస్టు పార్టీతో చర్చలు జరపాలని వక్తలు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కామ్రేడ్ సుబ్బారావు చూపిన బాటలో విప్లవ ప్రజా ఉద్యమాల నిర్మాణానికి సమైక్యంగా కృషి చేయాల్సిన అవసరం ఈనాడు మరింత ఎక్కువగా ఉందని వక్తలు అభిప్రాయపడ్డారు.

# మురళి నాయక్ కు ఘనంగా నివాళ్ళులు.



**పెనుగంచిప్రోలు, మే 12( వార్త ప్రభ )** భారత్-పాకిస్తాన్ మధ్య జరిగిన యుద్ధంలో వీర మరణం పొందిన మురళి నాయక్ కు పెనుగంచిప్రోలు జమ్మి చెట్టు సెంటర్లో మండల తెలుగుదేశంపార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోతు రమేష్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశం కోసం ప్రాణాలు విడిచిన మురళి నాయక్ సేవలను వారు కొనియాడారు. అనంతరం మురళి నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి కొవ్వొత్తుల వెలుగులో ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బాణావతు జగ్గయ్య. గుగులోతు ప్రవీణ్, గుగులోతా అంజి, గోపాలరావు, తదితరులు పాల్గొన్నారు.

# మనల్ని మనం రక్షించుకునేందుకే సైన్యం

పరాయి దేశంతో యుద్ధం చేయాలని ఏనాడు అనుకోలేదు : మాజీ సైనికుడు కొత్తపల్లి రాజేశ్వరరావు



**హనుమాన్ జంక్షన్, మే 12(వార్తాప్రభ)**మనం పరాయి దేశంతో యుద్ధం చేయాలని ఏనాడు మనం అనుకోలేదు మనల్ని మనం రక్షించుకునేందుకు సైన్యం ప్రతి నిముషం అప్రమత్తంగా ఉంటుందని బాపులపాడు మండలం రంగయ్య అప్పారావు పేట కు చెందిన మాజీ సైనికుడు కొత్తపల్లి రాజేశ్వరరావు అన్నారు.ఆర్మీలో పనిచేసినందుకు గర్వంగా ఉందన్నారు.తాను పదవీ విరమణ చేసి సంవత్సరాలు అయినప్పటికీ పాకిస్థాన్ చేసే దుశ్చర్యలకు రక్తం మరిగిపోతుందన్నారు. భారత సైన్యం దగ్గర ఆయుధాలకు కొదవలేదన్నారు.పాకిస్థాన్ రెచ్చగొట్టే విధానాలకు స్వస్తి పలకాలని లేకుంటే మూల్యం చెల్లించుకోవల్సి వస్తుందని రాజేశ్వరరావు హెచ్చరించారు. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదం తీవ్ర ముప్పుగా తయారైందని దేశంలో శాంతి స్థాపనకు ఆపరేషన్ సింధూర్ గొప్ప సైనిక చర్య అని కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం స్వాగతించాలని కొత్తపల్లి రాజేశ్వరరావు అన్నారు.

# భానోదయ స్కూల్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కాగిత



కృత్తివెన్ను **మే 12: (వార్తాప్రభ ప్రతినిధి)** కృత్తివెన్ను మండల పరిధిలోని సీతనపల్లి రత్తయ్య కాంప్లెక్స్ నందు ఏర్పాటు చేయబడిన భానోదయ పబ్లిక్ స్కూల్ ను పెడన నియోజకవర్గం శాసనసభ్యులు కృష్ణ ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత మాట్లాడుతూ భానోదయ పబ్లిక్ స్కూల్ దినదిన ప్రవర్ధమానం లా అభివృద్ధి చెందాలని చిన్నారులకు అత్యుత్తమ శిక్షణను అందించి వారు ఉన్నత శిఖరాలు అందుకునేలా చిన్నారులను తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ అండ్ ప్రిన్సిపల్ సీతాంబరం మాట్లాడుతూ మాట్లం గ్రామంలో 25 సంవత్సరాలుగా నడపబడుతున్న భానోదయ విద్యాసంస్థను మరింత కట్టుదిట్టమైన భద్రతాపరమైన సువిశాలమైన గదులతో కూడిన భవనంలో ఈ విద్యా సంవత్సరం నుంచి చిన్నారులకు విద్య నందించడం ఆనందంగా ఉందని ఇంతకుముందు తమ విద్యాసంస్థను ఆదరించిన రీతిగానే భవిష్యత్తులో కూడా తల్లిదండ్రులు ఆదరించాలని ఆయన కోరారు తమ పాఠశాల ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు కలిగిన ప్రాథమికోన్నత పాఠశాల అని ఆసక్తి కలిగిన తల్లిదండ్రులు అడ్మిషన్ల కై సంప్రదించాల్సిందిగా కోరారు ఈ కార్యక్రమంలోతెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పిన్నింటి రత్తయ్య జిల్లా కార్యదర్శి కునసాని చిన్న మాజీ ఎంపీపీ వల వల సత్యనారాయణ కొమలపూడి నీటి సంఘం అధ్యక్షులు కూనసాని శ్రీను మాజీ నీటి సంఘం అధ్యక్షులు నడుకుదుటి ఆంజనేయులు చేకురి వెంకట్రావు కొండ తదితరులుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు

# హుస్నాబాద్ శ్రీ రేణుక ఎల్లమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్, మే 12: (వార్తాప్రభ ప్రతినిధి)** హుస్నాబాద్ ఎల్లమ్మ ఉత్సవాలు బోనాలు ప్రారంభమయ్యాయి.మళ్ళీ పౌర్ణమి వరకు జరిగే ఉత్సవాలు లక్షలాది మంది పాల్గొని అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నారు.హుస్నాబాద్ నాయకులు ప్రజలంతా మీకు ఆతిథ్యం ఇచ్చి ఇందులో భాగస్వామ్యం అవుతున్నారు.ప్రభుత్వం పక్షాన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం.ఈ ప్రాంత ప్రజలకు కొంగు బంగారం గా ఎల్లమ్మ తల్లి ఆశీర్వాదం ఇస్తుంది

## శ్రీ తిరుపతమ్మ కు రెండు వెండి కుందులు బహుకరణ



**పెనుగంచిప్రోలు, మే 12 (వార్తాప్రభ) :** శ్రీ తిరుపతమ్మ అమ్మవారికి హైదరాబాద్ వనస్థలిపురం వాస్తవ్యులు జక్కిరెడ్డి వెంకటసుబ్బమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు జక్కిరెడ్డి వెంకట రామాంజనేయరెడ్డి భార్య సుజాత శ్రీ స్వామివారికి, అమ్మవారికి వెండి కుందుల జత తూకం 750 గ్రాములు బహుకరించినారు. వారికి దేవస్థానం వారు శేష వస్త్రములు వేద పండితుల చే ఆశీర్వచనం, తీర్థ ప్రసాదములు ఇవ్వడం జరిగినది.

## తూర్పు డిసిసి బ్యాంకు అధ్యక్షుడిగా తుమ్మల బాబు



**కాకినాడ,మే 12 (వార్తాప్రభ) :** తూర్పుగోదావరి జిల్లా సహకార బ్యాంకు అధ్యక్షుడిగా తుమ్మల రామస్వామి(బాబు)నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఒక ప్రకటనను విడుదల చేసింది. తుమ్మల బాబు ప్రస్తుతం కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడుగాను, కాకినాడ అభివృద్ధి మండలి (కౌడా) అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తాజాగా డిసిసి బ్యాంకు అధ్యక్షుడితో ఆయన మూడు పదవులను నిర్వహించనున్నారు. జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి తుమ్మల కీలకంగా వ్యవహరించారు. దాంతో ఆయనను జనసేన పార్టీ అధిష్టానం గుర్తించి కాకినాడ జిల్లా అధ్యక్షుడు గాను కుడా చైర్మన్ తో పాటు ప్రస్తుతం డీసీసీ బ్యాంకు చైర్మన్ పదవులను కట్టబెట్టింది. ఈ సందర్భంగా తుమ్మల బాబు మాట్లాడుతూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు చెందిన ఈ బ్యాంకును అభివృద్ధి పథంలో నడిపిస్తానని చెప్పారు.

## నేడు మందపాకల నాంచారమ్మ జాతర..!



**కోడూరు,మే 12 (వార్తాప్రభ) :** కోడూరు మండల పరిధిలోని మందపాకల గ్రామంలో వెంచేసి యున్న నాంచారమ్మ అమ్మవారి జాతర మహోత్సవం సోమవారం వైభవంగా జరుగుతుంది. జాతర నేపథ్యంలో అమ్మవారికి భక్తులు విశేషాలు పూజలు నిర్వహించి తమ యొక్క మొక్కుబడులు చెల్లించు కోగా. ప్రత్యేక అలంకరణలో అమ్మవారి భక్తులకు దర్శనమిచ్చారు.

## ఏ.పీ.ఎం.పీ.ఏ. ఆధ్వర్యంలో వీర జవాన్లకు నివాళులు







**మైలవరం,మే 12 (వార్తాప్రభ) :** పెహల్గం ఘటన లో ముష్కర మూకల దాడి లో అసువులు బాసిన పౌరుల కు బాసటగా నిలుస్తూ మన భారత దేశ సైన్యం పాకిస్తాన్ పై జరిపిన సైనిక చర్య ని సమర్థిస్తూ, మన సైనికుల సామర్థ్యా నికి గర్విస్తూ నేడు ఉదయం 10 గంటలకు ఎపిఎం పిఏ జర్నలిస్ట్ యూనియన్ మైలవరం శాఖ ఆధ్వర్యంలో లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఎన్.సి.సి,ఎన్.ఎస్.ఎస్ వారి అనుసందానం తో స్థానిక బస్టాండ్ నుంచి పంచాయతీ కార్యాలయం వరకు జరిగిన సమైక్యతా ర్యాలీ నిర్వహించడం జరిగింది.. ఈ ..కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సంస్థలు, ప్రవేటు స్కూల్స్ యాజమాన్యం, అధికారులు పాల్గొన్నారు.

## నందమూరి వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తూ తారక రామారావు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

● స్వర్గీయ హరికృష్ణ మనుమడు తారక రామారావు నూతన సినిమా ప్రారంభోత్సవ పూజల్లో పాల్గొని అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము..





**గుడివాడ,మే 12 (వార్తాప్రభ) :** నందమూరి వారసత్వాన్ని మరింత ముందుకు తీసుకువెళ్తూ తారక రామారావు గొప్ప విజయాలను అందుకోవాలనీ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆకాంక్షించారు. సోమవారం హైదరాబాద్ లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద నందమూరి హరికృష్ణ మనవడు, జానకిరామ్ కుమారుడు.. తారక రామారావు హీరోగా, దర్శకుడు వై.వి.ఎస్.చౌదరి తెరకెక్కిస్తున్న కొత్త సినిమా ప్రారంభోత్సవ పూజా కార్యక్రమాల్లో నారా భువనేశ్వరి, దగ్గుపాటి పురందేశ్వరి ఎన్టీఆర్ కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే రాము పాల్గొన్నారు. ముందుగా స్వర్గీయ ఎన్టీఆర్ కు ఎమ్మెల్యే రాము పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం హీరో తారక రామారావు, చిత్ర కథానాయకి వీణరావుకు పుష్పగుచ్ఛాలు అందించిన ఎమ్మెల్యే రాము వారికి శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ.. నా ఆరాధ్య దైవం అన్న ఎన్టీఆర్ ముని మనుమడు తారకరామారావు తొలి చిత్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషకరంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈ చిత్రానికి గుడివాడకు చెందిన వైవిఎస్ చౌదరి దర్శకత్వం వహించడం గర్వంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. సీనియర్ ఎన్టీఆర్ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లే నటుడిగా, జానకిరామ్ కుమారుడిగా ఆయన ప్రయాణం గొప్ప విజయాలతో ముందుకు సాగుతూ, నటనలో ఉన్నత శిఖరాలు అందుకొని కుటుంబంతో పాటు.. తెలుగు సినిమా గర్వపడేలా చేయాలని కోరుకుంటున్నాను అని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు.

## ఎండ నుంచి ఉపశమనం.. పాదచారులకు మజ్జిగ పంపిణీ..





**గుడివాడ,మే 12 (వార్తాప్రభ) :** సోమవారం శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం అధ్యక్షులు పుట్టి హరికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఉప్పల వెంకటేశ్వరరావు 4వ వర్ధంతి సందర్భంగా వారి కుమారులు ఉప్పల ప్రద్యుత్ బాబు ల సహకారంతో స్థానిక బంటుమిల్లి రోడ్డు లోని శ్రీకృష్ణ ఎంటర్ప్రైజెస్ షాప్ వద్ద పాదచారులకు మజ్జిగ పంపిణీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఉపాధ్యక్షులు యలవర్తి శ్రీనివాసరావు, జాయింట్ సెక్రెటరీ కిలారపు రంగ ప్రసాద్ లు విచ్చేసి మజ్జిగ పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు వసంతవాడ దుర్గారావు, శొంఠి రామకృష్ణ లు బొగ్గరపు తిరుపతయ్య, జాజుల తాతారావు, పుట్టి రాజు, జాజుల మునీంద్ర, కంతేటి హరిబాబు, పులవర్తి సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

**గుడివాడ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో.. :** మే 12 వ తారీకు మధ్యాహ్నం 12 గంటలకు స్థానిక వాసవి చౌక్ నందు గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థాన ముఖ ద్వారం నందు ది గుడివాడ వాకర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో కే. నాగిరెడ్డి గారి సౌజన్యంతో 400 మందికి ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం దిగ్విజయంగా జరిగింది. ఈ కార్యక్రమమునకు ది గుడివాడ వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డివి సత్యనారాయణ, సెక్రటరీ ఎం. లక్ష్మీనారాయణ రెడ్డి, ట్రెజరర్ చలివాది మోహన్ రావు, మరియు ముఖ్యఅతిథిగా కే. నాగిరెడ్డి గారు మరియు డాక్టర్ కోలా వెంకటేశ్వరరావు, అయితే గోపాలకృష్ణమూర్తి, జగ్గారావు లు పాల్గొన్నారు. దండమూడి సీతారామస్వామి, చిన్నం గంగాధర్ లు మొదలగు వారు పాల్గొని ఈ కార్యక్రమమును దిగ్విజయం చేసినారు.

## ప్రమాదం జరిగే వరకు పట్టించుకోరా...???





**కంకిపాడు,మే 12 (వార్తాప్రభ) :** ప్రమాదం జరిగి ప్రాణాలు పోయి కుటుంబం రోడ్డును పడే వరకు అధికారులు పాలకవర్గం పట్టించుకోరా అని ప్రయాణికులు ఆవేదనతో ప్రశ్నిస్తున్నారు???. వివరాల్లోకి వెళితే మండలంలోని కోలవెన్ను శివారు మాదాసు వారి పాలెం ,గొల్లగూడెం గ్రామాలకు సరిహద్దులో సుమారు రెండు ఎకరాల్లో చాపల చెరువు ఉంది. ఈ చెరువుకు అనుకొని ప్రధాన రహదారి, డొంక రోడ్డుకి రహదారులు ఉన్నాయి ఈ రహదారులు అనుకొని ఉన్న చెరువు కార్నర్ వద్ద కోతకు గురైంది, గొల్లగూడెం గ్రామం నుంచి తూము ద్వారా వచ్చే డ్రైనేజీ వాటర్ కానీ, వ్యర్థాలవలగాని, పశువులు సేద తీరడానికి చెరువులో దిగేటప్పుడు, ఎక్కేటప్పుడు డొంక రోడ్డు, ప్రధాన రహదారి రోడ్డు మార్జిన్లు కొట్టుకుపోయి కోతకు గురి అయ్యాయి. డొంక రోడ్డు రహదారి వెంబడి వేల ఎకరాలు సాగు చేసే రైతులు నిత్యం పొలం పనులకి, ధాన్యం తరలింపుకి డొంక రోడ్డు వెంబడి రావాలి, ప్రధాన రహదారి వెంబడి మాదాసివారిపాలెం, కుందేరు, కోలవెన్ను వివిధ గ్రామాల నుంచి కంకిపాడు, విజయవాడ, వివిధ ప్రాంతాలకు ఉద్యోగము, ఉపాధి, విద్య అవసరాల కోసం ఈ రహదారి వెంబడి రోజు వేల సంఖ్యలో ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోలు, లారీలు వెళుతుంటాయి మార్జిన్ కోతకు గురవడంతో ఎదురు, ఎదురుగా వచ్చే వాహనాలు తప్పుకునే వెళ్లే అవకాశం లేక, భారీ వాహనాలను క్రాస్ చేసే సమయంలో మార్జిన్ ఉందని వెళ్లి ప్రమాదాలు గురవటం, రాత్రి సమయంలో మార్జిన్ ఉందని వెళ్లిన ద్విచక్ర వాహనదారులు రోజుకి ఒక ద్విచక్ర వాహనదారుడన యాక్సిడెంట్ కి గురై గాయాల పాలవుతున్నారు. కార్లు, ఆటోలు అదుపుతప్పి సందర్భాలు చాలా జరిగాయి. ఇన్ని ప్రమాదాలు జరుగుతుంటే పంచాయతీ పాలకవర్గం, ప్రజాప్రతినిధులు, అధికారులు, చెరువు నిర్వహణ చూసే సొసైటీ వారు రోడ్డుపై వెళ్తున్నప్పుడు కనబడటం లేదా??. ఎందుకు పట్టించుకోవటం లేదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే, సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని ప్రమాదాల నుంచి కాపాడాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## కృష్ణాజిల్లా, పెడన నియోజవర్గం, గూడూరు మండలం, తరకటూరు గ్రామం..





**పెడన,మే 12 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం లో మేజర్ పంచాయతీలో రెండవ మేజర్ పంచాయతీ అయినటువంటి తరకటూరు మెయిన్ రోడ్డు నుంచి రెండు కిలోమీటర్లు మేర రోడ్ల పరిస్థితి చాలా అధ్వానంగా అయితే ఉన్నది ఈ విషయము గురించి కృష్ణా జిల్లాలో ఉన్నటువంటి మంత్రి కొల్లు రవీంద్ర గారి పి ఏ భాషా గారికి అలాగే శాసనసభ్యులు ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ గారి పీఏలు అయినటువంటి రామన్ గారికి అలాగే మూర్తి గారికి ఈ విషయం గురించి స్పష్టంగా చెప్పడం జరిగినది తరకటూరు గ్రామములో ఉన్నటువంటి ప్రజల గురించి కొంచెం శ్రద్ధ చూపించి ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ తో మాట్లాడి తరగటూరు మెయిన్ రోడ్డు సాంక్షన్ చేపించవలసినదిగా మనవి రోడ్డు అయితే గనక చాలా దారుణంగా ఉంది అలాగే ఈ తరకటూరు గ్రామమును మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు బాలసౌరి గారు దత్తత తీసుకోవడం జరిగినది కోటిన్నర పెట్టి గుంటూరు రాస్తారో అలాగే వంతెన మెయిన్ రోడ్డు పోపుస్తావని వైసీపీ ప్రభుత్వంలో ఎంపీగా ఉన్నప్పుడు హామీ ఇవ్వడం జరిగినది కొంచెం ఈ రోడ్డు దుస్థితి గురించి పట్టించుకుని అతి త్వరలో రోడ్డు వేపించవలసినదిగా మనవి.

## కలెక్టరేట్‌లో 100 అర్జీల స్వీకరణ

**విజయవాడ, మే 12 (వార్తాప్రభ) :** జిల్లాస్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమం సోమవారం తిరువూరులో జరగ్గా.. విజయవాడలోని జిల్లా కలెక్టరేట్‌లో కూడా ప్రజల నుంచి పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) కార్యక్రమం ద్వారా అర్జీలు స్వీకరించారు. డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం మొత్తం 100 అర్జీలను స్వీకరించారు. రెవెన్యూ శాఖకు సంబంధించి 37 అర్జీలు రాగా, పోలీసు శాఖకు సంబంధించి 16 అర్జీలు వచ్చాయి. పంచాయతీరాజ్‌కు 7, పురపాలక శాఖకు 6, సర్వే శాఖకు 6 అర్జీలు వచ్చాయి. గృహ నిర్మాణ శాఖకు సంబంధించి మూడు అర్జీలు రాగా పౌర సరఫరాలు, ఫైబర్ నెట్, వైద్య ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమానికి సంబంధించి రెండు చొప్పున అర్జీలు వచ్చాయి. వయోజన విద్య, విద్యుత్, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం, డీఆర్‌డీఏ, విద్య, ఉపాధి, ఎండోమెంట్స్, మత్స్య, ఇరిగేషన్, లీడ్ బ్యాంక్ మేనేజర్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, రహదారులు-భవనాలు, రిజిస్ట్రేషన్స్-స్టాంప్స్, గ్రామీణ నీటి సరఫరా, సైనిక సంక్షేమం విభాగాలకు ఒకటి చొప్పున అర్జీలు వచ్చాయి.

## విద్యార్థులకు వర్డ్ డిక్టేషన్‌లో శిక్షణ..



**గుడివాడ,మే 12 (వార్తాప్రభ) :** వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా సోమవారం చౌటపల్లి శాఖ గ్రంథాలయంలో చిన్నారులకు పదాల డిక్టిటేషన్‌లో శిక్షణ నిచ్చినట్లు నిర్వాహకుడు జి. రత్నచంద్ర తెలిపారు. గత కొన్ని రోజులుగా చిన్నారులకు హౌసీ ఆటలు, చిత్రలేఖనంలో శిక్షణ, కథలు చెప్పడం, చదివించిడం మరియు ఆటపాటలు నేర్పుతున్నట్లు రత్నచంద్ర పేర్కొన్నారు.

## అక్కినేని నాగేశ్వర రావు కళాశాలలో 14న జాబ్ మేళా

**గుడివాడ,మే 12 (వార్తాప్రభ) :** నైపుణ్యాల అభివృద్ధి మరియు శిక్షణ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు గాను 14వ తేదీ (బుధవారం) ఉదయం గుడివాడ లోని అక్కినేని నాగేశ్వరరావు (ఏఎన్నార్) కళాశాల నందు "జాబ్ మేళా" నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా॥ పి.జె.యస్. కుమార్ తెలియజేసారు. ఈ జాబ్ మేళాలో, హెటిరో ల్యాబ్స్ లిమిటెడ్, ఎమ్ఆర్ఎఫ్ లిమిటెడ్, ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్సు, గోదావరి కృష్ణ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్, ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్, సుధీర్ టింబర్స్ ప్రైవేట్ లిమిటెడ్, కురాకు ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, మెడ్ప్లస్ హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, పేటిఎమ్, వరుణ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్, మోహన్ స్పింటెక్స్ ఇండియా లిమిటెడ్, సిఎంఆర్ షాపింగ్ మాల్ తదితర ప్రముఖ కంపెనీల వారు పాల్గొంటున్నారని ఉపాధి అధికారి/డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డి. విక్టర్ బాబు మరియు ఏపిఎస్ఎస్‌డిసి సంస్థ జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డాక్టర్ పి.నరేష్ కుమార్ తెలిపారు. ఈ కంపెనీలలో గల ఉద్యోగాలకు టెన్త్, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, బి.ఫార్మసి మరియు పీజి పూర్తిచేసిన 18 నుండి 35 సంవత్సరాల లోపు యువత అర్హులని, ఎంపిక అయిన వారికి ఆసక్తికర వేతనముతో పాటు ఇతర సౌకర్యాలతో కూడిన ఉద్యోగ అవకాశాలు కలవని, మే 14న నిర్వహించబోయే జాబ్ మేళాకు హాజరయిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం ద్వారా సదరు ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి మరియు తగిన అర్హతలు గల అభ్యర్థులు ముందుగా తప్పనిసరిగా తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ అయి సదరు జాబ్ మేళాకు రెస్యూమ్‌తో లేదా బయోడేటా ఫారంలతో పాటు ఆధార్, ఆధార్ కు లింక్ అయిన ఫోన్ నంబర్, పాన్, పాస్ పోర్ట్ సైజు ఫొటోస్ మరియు సర్టిఫికెట్ల జిరాక్సు కాపీలతో రావాలని మరియు ఈ అవకాసాన్ని నిరుద్యోగ యువతీ,యువకులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేసారు. మరిన్ని వివరాలకు 98488 19682, 96666 54641, 96767 08041 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## వ్యభిచార గృహంపై దాడి.. ఇద్దరు నిందితుల అరెస్ట్..

**గుడివాడ,మే 12 (వార్తాప్రభ) :** గుడివాడ రూరల్ మండలం, వలివర్తిపాడు గ్రామ పరిధిలో గల అరుంధతి కాలనీ నందు ఒక గృహంలో వ్యభిచార కేంద్రం నిర్వహిస్తున్నారు అనే సమాచారం రాగా ఈరోజు అనగా 12 05.2025 ఉదయం సుమారు 10 గంటల సమయంలో గుడివాడ తాలూకా ఎస్ఐ శ్రీ నంబూరి చంటి బాబు గారు ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు తన సిబ్బందితో కలిసి మధ్యవం-స్థల సమక్షంలో రైడ్ చేసి వ్యభిచార గృహ నిర్వాహకులు అయిన కొండ్రు నాగ జ్యోతి భర్త లాజర్, వయసు 35సం, అరుంధతి కాలనీ, గుడివాడ రూరల్ మరియు రావడి శ్రీనివాస్ తండ్రి నాగేశ్వరరావు, వయసు 25సం, శ్రీకాళహస్తి కాలనీ, గుడివాడ రూరల్ అను వారిని మరియు ఒక మహిళ (బాధితురాలు) మరియు ఒక విటుడ్ని అదుపులోకి తీసుకోవడమైనది, దర్యాప్తు ప్రారంభించిన గుడివాడ రూరల్ సిఐ శ్రీ ఎస్ ఎల్ ఆర్ సోమేశ్వర రావు గారు కోర్టు వారు ముందు హాజరపరచగా ముద్దాయిలకు 14 రోజుల రిమాండ్ విధించారు.

## మాజీ మంత్రి విడుదల రజిని పై సీఐ దురుసు గా ప్రవర్తించిన తీరు అమానుషం

● గన్నవరం రాయినగర్ లోని జడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి నాయకత్వన ప్లేకార్డులతో నిరసన.



**గన్నవరం,మే 12 (వార్తాప్రభ) :** మాజీ మహిళ మంత్రి విడుదల రజిని ని పోలీస్ సి ఐ దురుసుగా ప్రవర్తించిన ఘటనపై ఈ రోజు గన్నవరం లోని జడ్పీటీసీ కార్యాలయం వద్ద అన్నవరపు ఎలిజబెత్ రాణి నాయకత్వన వైస్సార్సీపీ శ్రేణులు కార్యకర్తలు ప్లే కార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం 11 నెలల కాలంలో మహిళలకు రక్షణ లేదన్నారు. వైస్సార్సీపీ రాష్ట్ర నాయకురాలు, మాజీ మహిళ మంత్రి విడుదల రజిని ని శనివారం నాడు కారులో కూర్చున్నా ఆమెను పోలీసులు చెయ్యి పట్టుకొని క్రిందకు లాగటం చాలా సిగ్గు చేటని అన్నారు. ఈ ఘటనకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వంన్ని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం తడికొండాలో అర్ద రాత్రి పూట వైస్సార్సీపీ ఎంపీటీసీ దళిత మహిళ కల్పన ఇంటికి రాత్రి సమయంలో పోలీసులు వెళ్లి ఆమెను అరెస్టు చేస్తున్నామని అనగా ఆమే చిర కట్టుకొని వస్తాను అన్న వినకుండా పోలీసులు లాక్కువేళ్లారన్నారు. కూటమి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేదన్నారు. మహిళలపై అక్రమ కేసులు పెట్టి భయపెట్టాలని కూటమి ప్రభుత్వం చూస్తూన్నారని, గన్నవరం నియోజకవర్గంలో ఇప్పటికే ఇద్దరు వైస్సార్సీపీ మహిళలను 80 రోజులు జైల్లో పెట్టారని, రాష్ట్రము లో చాలా మంది వైస్సార్సీపీ మహిళలను జైలుకు పంపారని ఇంతకన్నా మీరు చేయగగింది ఏమి లేదని, తొందరలోనే ప్రజలు మీకు గుణపాఠం చెపుతారని ఆమే అన్నారు. ఈ కార్యక్రమం లో వైస్సార్సీపీ వార్డ్ మెంబర్ రత్న మాల, వైస్సార్సీపీ జిల్లా నాయుకులు వైస్సార్సీపీ మైనార్టీ రాష్ట్ర నాయకులు చిన మస్తాన్,కాట్రూ ధర్మరావు,అన్నవరపు జయ లక్ష్మి, అన్నవరపు రజిత,వి పద్మ,కె రజిని,పూజిత, వి శిరి,సురేష్, వైష్టనవి,జారీష తదితరులు పాల్గొన్నారు.

# భరత మాతకు 'తెలుగునాట' ఘన నీరాజనం

● తెలుగునాట క్రియేషన్స్ ఆధ్వర్యంలో 10 మంది విశిష్ట మహిళలకు ఘన సత్కారం
● మాతృ దినోత్సవం సందర్భంగా స్ఫూర్తిదాయక కార్యక్రమం ● మన మాతృమూర్తులందరి విజయమే ఆపరేషన్ సిందూర్ ● తెలుగునాట క్రియేషన్స్ అధినేత మాదల వేణు




**విజయవాడ,మే 12 (వార్తాప్రభ) :** ఈ మాతృ దినోత్సవ వేళ.. భరత మాతకు తెలుగునాట క్రియేషన్స్ ఘనంగా నీరాజనాలర్పించింది. వివిధ రంగాల్లోని విశిష్ట మహిళలను ఒకే వేదిక పైకి తీసుకొచ్చి, ఆ మాతృమూర్తులను ఘనంగా సత్కరించి గౌరవించింది. మన దేశానికి చెందిన ఇరువురు మహిళా యోధులు ముందుండి నడిపించిన ఆపరేషన్ సిందూర్ విజయాన్ని మాతృ దినోత్సవ సాక్షిగా సంబరంగా జరుపుకున్నారు. ఈ స్ఫూర్తిదాయక కార్యక్రమానికి తెలుగునాట క్రియేషన్స్ వారు రూపకల్పన చేశారు. నగరంలోని హోటల్ మురళీ ఫార్చ్యూన్ నందు జరిగిన ఈ కార్యక్రమం.. మాతృ దినోత్సవ స్ఫూర్తిని, దేశ రక్షణలో మన మాతృమూర్తుల త్యాగ నిరతిని ఘనంగా చాటి చెప్పింది. సీనియర్ ఐపీఎస్ అధికారి, నగర డీసీపీ కె.జి.వి. సరిత, ప్రముఖ మోటివేషన్ స్పీకర్ భారతీయం సత్యవాణి, ప్రఖ్యాత కూచిపూడి నృత్యకారిణి స్వాతి సోమనాథ్, అక్కినేని గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ మణి అక్కినేని, ఆదిత్య గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ శృతి రెడ్డి, చంద్రగిరి జెడ్పీటీసీ పద్మజా రెడ్డి, ఆదర్శ రైతు ఈశ్వరమ్మ, ప్రముఖ ఆర్ట్ డైరెక్టర్, ప్రొడక్షన్ డిజైనర్ మోనికా నిగోత్రే, రంగస్థల కళాకారిణి బుర్రా విజయలక్ష్మి, సంస్థితి డైరెక్టర్ ఎం.ఎల్. త్రిపుర సుందరిలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తెలుగునాట క్రియేషన్స్ అధినేత మాదల వేణు ప్రసంగిస్తూ.. ఆపరేషన్ సిందూర్ ఘన విజయం మన దేశంలోని మాతృమూర్తులందరి విజయమని అన్నారు. ఎందరో మాతృమూర్తుల త్యాగాల ఫలితంగా వికసిత్ భారత్ స్వప్నం సాకారమవబోతోందని, గణతంత్ర భారతం శత్రు దుర్భేద్య శక్తిగా ఆవిర్భవించిందని అన్నారు. ఆపరేషన్ సిందూర్ కు సారథ్యం వహించిన మహిళామణులకు, దేశ సైనికులను వెనకుండి నడిపిస్తున్న మాతృమూర్తులకు నీరజనాల ర్పిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని మాదల వేణు వివరించారు. సన్మాన గ్రహీతలకు త్రివర్ణ పతాకంతో పాటు, సింధూరం నింపిన భరిణెలను నిర్వాహకులు కానుకగా అందజేశారు.

# సీనియర్ జర్నలిస్ట్ అర్ కోటేశ్వరరావుకు జ్ఞాని జైల్ సింగ్ అవార్డు..



**విజయవాడ,మే 12 (వార్తాప్రభ) :** సీనియర్ జర్నలిస్ట్ అర్ కోటేశ్వ రరావు ను మాజీ రాష్ట్రపతి జ్ఞాని జైల్ సింగ్ నేషనల్ మెమోరియల్ అవార్డు 2025 తో ఘనంగా సన్మానించారు. ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో ఈమేరకు అవార్డు ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారులు ఎండి షరీఫ్ అందజేశారు. గత మూడు దశాబ్దాలపైగా గుంటూరు విజయవాడలో "జనత" దిన పత్రిక స్టాఫ్ రిపోర్టర్ గా పనిచేసిన కోటేశ్వరరావు గత రెండు సం.లుగా "వార్తా ప్రభ"లో స్టేట్ బ్యూరో గా పని చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ విజయవాడ నాయకులైన కోటేశ్వరరావు జ్ఞానీ జైల్ సింగ్ నేషనల్ అవార్డు అందుకోవడం పట్ల ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అధ్యక్షులు వీర్ల శ్రీ రామ్ యాదవ్, ఆంధ్రప్రదేశ్ సంపాదకుల సంఘ అధ్యక్షులు కే ప్రసాద్ బాబు, ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కాకుమాని వెంకట వేణు, సీనియర్ జర్నలిస్ట్ కే. నమ్మయ్య, గుంటూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కుమార్ రాజా మరియు వివిధ జర్నలిస్టుల సంఘ నాయకులు యేమి నేని వెంకటరమణ, మత్తి శ్రీకాంత్, తాళ్లూరి అనిల్ కుమార్, పసుపులేటి చైతన్య, జి శ్యాంబాబు, "అంతరాత్మలి శ్రీనివాస్ రావు, నాగోతి శ్రీనివాసరావు, రాజా, ప్రశాంత్ తదితర జర్నలిస్టులు శుభాకాంక్షలు తెలిపారు.

# ఆకులమన్నాడు లో రక్షితం మంచినీటి పథకం అధునీకరణ పనులు




**పెడన,మే 12 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గంలోని గూడూరు మండలం ఆకులుమన్నాడు గ్రామంలో13.00 లక్షల రక్షిత మంచినీటి పథకం ఆధునీకరణ పనుల ప్రారంభోత్సవం సోమవారం జరిగింది. గూడూరు గ్రామంలో గూడూరు తుమ్మలపాలెం రోడ్డు లజ్జబండ కాలువ పై వంతెన నిర్మాణానికి 338.41 లక్షల వ్యయంతో నిర్మించనున్న బ్రిడ్జి పనులు శంకుస్థాపన కార్యక్రమంలో మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ బాలసౌరి మాట్లాడుతూ కత్తులవానిపాలెం పై వంతెన నిర్మాణం కూడా త్వరలో పూర్తి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ పెడన నియోజకవర్గం వర్గాన్ని అభివృద్ధి పథంలో ఎంపీ సహకారంతో ముందుకు తీసుకువెళతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ గూడూరు మండల టిడిపి అధ్యక్షులు పోతన స్వామి జడ్పిటిసి వేముల సురేష్ రంగబాబు జనసేన నాయకులు పంచకర్ల సురేష్ దాసరి ఉమా సాయిరాం సర్పంచులు లింగం సులోచనా రాణి మొహమ్మద్ రఫీ గోపి నాగబాబు కాస గాని శ్రీనివాసరావు ఎన్ ఏ బేగ్ అన్నం హరి రామ కృష్ణ తలుపుల కృష్ణ శయన సోమయ్య బొర్రా శ్రీను కాట్రెడ్డి నాగ మురళి తోట వేణు ఎజ్జు శివాజీ బాసం శెట్టి విజయ్ తదితరులు పాల్గొన్నారు

# ఓటమిలోనూ గొప్ప అవకాశం దాగి ఉన్నది. - డాక్టర్. కాద వెంకట రమణ






**కాకినాడ,మే 12 (వార్తాప్రభ) :** ఓటమిలోనూ అది తీసుకువచ్చే నిరాశలోనూ గొప్ప అవకాశం దాగి ఉన్నదన్నారు సత్య చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ ప్రముఖ రేడియాలజిస్టు డాక్టర్ కాద వెంకట రమణ సత్య స్కాన్స్, డయాగ్నోస్టిక్స్, సత్య చారిటబుల్ ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం కాకినాడలోని దంటు కళా క్షేత్రంలో పదవ తరగతి విద్యార్థులకు ఉపకార వేతనాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యతిధిగా పాల్గొన్న డాక్టర్ కాద వెంకట రమణ మాట్లాడుతూ ఓటమి అనే నివురు లోపల విజయం అన్న నిప్పుకణిక దాగి ఉందనే విషయాన్ని విద్యార్థులు తెలుసుకున్న నాడే కోరుకున్న విజయాలను చేరుకోవచ్చని చెప్పారు. విద్యలో నాణ్యత, నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించి యువత భవిష్యత్తును తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రతిభ కలిగిన విద్యార్థులకు ప్రతీ ఏటా తమ సంస్థల తరఫున ఉపకార వేతనాలను అందించడం జరుగుతుందన్నారు. మరో అతిధి కాకినాడ సీ పోర్టు చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మురళీధర్ మాట్లాడుతూ సానుకూల దృక్పథం, నిబద్ధతతో ఉంటే విజయాలు వాటంతట అవే వస్తాయనడానికి తన జీవితమే ఒక ఉదాహరణ అని చెప్పారు. ఆలోచనలు వికసించి,ఆచరణకు పురికొల్పే అర్థవంతమైన శీల నిర్మాణ సాధనే గౌతమ బుద్ధుడు బోధించిన అష్టాంగ మార్గం అన్నారు. తెలంగాణ రాష్ట్ర కమర్షియల్ ట్యాక్స్ రిటైర్డు అడిషనల్ కమీషనర్ వై.సత్యనారాయణ. జీవితంలో నిజమైన సంతోషం పొందడానికి మన ఆలోచనా విధానం చాలా కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు సత్యనారాయణ.కోనసీమ, తూర్పుగోదావరి, కాకినాడ జిల్లాల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు,గురుకుల పాఠశాలలో విద్యనభ్యసించి పదవతరగతి పరీక్షలలో 540 మార్కులు సాధించిన విద్యార్థులకు నిర్వహించిన వ్రాత పరీక్ష ఆధారంగా ప్రతిభ కనపరచిన 70 మంది విద్యార్థులకు సుమారు రూ.3 లక్షలు ఉపకార వేతనాలను కార్యక్రమానికి హాజరైన అతిధుల చేతులమీదుగా విద్యార్థులకు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ హెల్త్‌వర్సిటీ పూర్వ ఉప కులపతి డాక్టర్ వై.బాబ్జీ, డాక్టర్ ఆర్.ఎన్.బి.చక్రపాణి, డాక్టర్ రామ్ స్వరూప్ జవహర్,సామాజిక కార్యకర్త అల్లూరి సురేంద్ర, పడాల చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ సూర్య ప్రసాద్, అభ్యుదయ రచయితల సంఘం కాకినాడ జిల్లా అధ్యక్షుడు పి. సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బి.సి.నేత "భేరి" జన్మదిన వేడుక..




**హైదరాబాద్, మే 12 (వార్తాప్రభ) :** తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు, యాదవ మహాసభ సలహాదారు, నేతాజీ నగర్ కాలనీ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ఉప సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ జన్మదిన వేడుకను నేతాజీ నగర్ ఉపాధ్యక్షులు రాయుడు, బీసీ ఫెడరేషన్, నేతాజీ నగర్ కాలనీ సంక్షేమసంఘం, నేతాజీ నగర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకోవడం విశేషం. నేతాజీ నగర్ గుల్మోహర్ పార్క్ బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో బేరి రామ్ చంద్ర యాదవ్ జన్మదిన వేడుకను ధూమ్ ధామ్ గా ఘనంగా జరుపుకోవడం సంతోష దాయకం. పండుగ వాతావరణములో అందరూ హ్యాపీ హ్యాపీ బర్తే రామ్ చందర్ భాయ్ హ్యాపీ బర్తే రామచంద్ర అన్న హ్యాపీ బర్తే అధ్యక్ష..... నినాదాలతో కేరింతలతో జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ యువజనలు పెద్దలు కాలనీవాసులు అభిమానులు అందరూ కేరింతలు కొడుతూ పెద్ద కేక్ ను ఘనంగా కట్ చేయడం జరిగింది. ముఖ్యంగా ఈ కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ ప్రత్యేకంగా పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయురారోగ్యాలతో నూరేళ్లు చల్లగా బ్రతికి మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షిస్తూ సమాజ సేవ చేయాలనివారు ఆశీర్వదిస్తూ వేడుకలో పాల్గొన్నారు. యువజన సంఘం అధ్యక్షులు సైదులు యాదవ్ ఆధ్వర్యంలో అందరూ పాల్గొని శాలువాలతో, బొకేలతో సత్కరిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. యువజన సంఘం కార్యవర్గ సభ్యులు శాలువాలతో సన్మానం చేయడం జరిగింది. యూనివర్సిటీ సీనియర్ ఉద్యోగి నరసింహ యాదవ్ శాలువతో సత్కరించారు. నేతాజీ నగర్ కాలనీ ఉపాధ్యక్షులు రాయుడు శాలువాలతో సత్కరించి బోకే సమర్పించి అభిమానం చాటుకున్నారు. సైదులు చంద్రశేఖర్ యాదవ్ యువజన సంఘ సభ్యులు పాల్గొన్న వారంతా శాలువాలతో సత్కరించారు. బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ తన అభిమానిని శాలువాతో సన్మానం చేసి మాట్లాడడం జరిగింది. భేరి రామచంద్ర యాదవ్ చిన్న స్థాయి నుండి వచ్చి యాదవ మహాసభ రంగారెడ్డి జిల్లా అధ్యక్షునిగాను యాదవ మహాసభలో ఉపాధ్యక్షుడిగాను, బీసీ సంక్షేమసంఘం ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో ఉపాధ్యక్షు లు గాను, ప్రస్తుతం బీసీ ఫెడరేషన్, బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షునిగాను దినదినాభివృద్ధి చెంది సమావేశంలో సమాజంలో గొప్ప గా ఎదుగుతున్నారన్నారు. ముఖ్యంగా యాదవ సమాజానికి కాకుండా బీసీల అందరికీ సేవ చేయడం సమంజసం అని ఆయన భావించడం వర్ణనకు అతీతం నేతాజీ నగర్ కాలనీలో అధ్యక్షునిగా సమస్యల పరిష్కారంలో అంత ఎత్తుకు ఎదిగినందుకు సంతోషం వ్యక్తపరుస్తూ ధన్యవాదాలు తెలియడం జరిగింది. జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయురారోగ్యాలతో పది కాలాలపాటు వందేళ్లు చల్లగా బ్రతికి సమాజంలో మంచి పేరు తెచ్చుకొని త్యాగమూర్తి గా వెలుగు వెలిగాలని ఆశీర్వదించడం జరిగింది. ఈ జన్మ దిన వేడుకల్లో కాలనీ ఉపాధ్యక్షులు రాయుడు ఆధ్వర్యంలో బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, సీనియర్ ఉద్యోగి సెంట్రల్ యూనివర్సిటీ నరసింహా యాదవ్, కే రాము యాదవ్, వెంకట్ మేస్త్రి, రాజేష్, కిరణ్, కుమార్, కృష్ణ గౌడ్, కిరణ్ ముదిరాజ్, రాజు పద్మశాలి, శివసాగర్, రాజేష్ నాయక్, యువజన విభాగం అధ్యక్షులు డిజే భవన్, బాలరాజ్ సాగర్, భరత్, విజయ్, అశోక్, యువజన సంఘం సభ్యులు అభిమానులు అందరూ పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు ఆత్మ సాక్షిగా తెలుపుకోవడం జరిగింది.

# తప్పుడు కేసులతో ప్రజాదరణ ఆపలేరు - కన్నమాలశామ్యూల్..



**పెనుగంచిప్రోలు,మే 12 (వార్తాప్రభ) :** తప్పుడు కేసులతో ప్రజాదరణ ఆపలేరని రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నమాల శామ్యూల్ అన్నారు. దేశం అంతా యుద్ధంలో ఉంటే, చంద్రబాబు మాత్రం రాజకీయ కక్షతో మొన్న గుంటూరు జిల్లా తాడికొండ మండలం కంతేరు గ్రామ యంపీటీసి దళిత మహిళ వలపర్ల కల్పన ని అర్ధరాత్రి, చట్టవ్యతిరేకమైన చర్యలు తో ,మహిళ అనే గౌరవం లేకుండా, నైటీ మార్చుకుని, చీర కట్టుకుని వస్తానని అని ప్రాదేయపడినా వినకుండా పోలీసులు దురుసుగా అరెస్టు చేయడం తాగు దారుణమన్నారు. నిన్న మాజీమంత్రి మహిళ అనే మర్యాద లేకుండా, విడుదల రజినీ పై సిఐ సుబ్బరాయుడు ఒక మాజీ మంత్రి మహిళా బీసీ నాయకురాలు అని చూడకుండా విచక్షణారహితంగా దౌర్జన్యం గా దురుసుగా ప్రవర్తించడం, పోలీసులు కూటమ ప్రభుత్వం కార్యకర్తలా వ్యవహరించినట్లు అర్థమవుతుందన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పోలీసులు ద్వారా చేపిస్తున్న చట్టవ్యతిరేకమైన చర్యలకు ఇది పరాకాష్ట అన్నారు. దళితులపై అమానుషంగా తప్పుడు కేసులు పెట్టి చిత్రహింసలు పెట్టి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న ఈ కూటం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపుగా 11 నెలలు కావస్తున్నా, ఇచ్చిన హామీలను నెరవేర్చుక పోగా నెలకొక పుకారుతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై జగన్మోహన్ రెడ్డి పై నిందలతో బురదజల్లుతూ కాలం గడుపుతున్నారన్నారు. ప్రజలను పథకాలపై ఆలోచన లేకుండా డైవర్ట్ పాలిటిక్స్ డైరెక్టర్ గా వ్యవహరిస్తుందన్నారు. ఈ కూటం ప్రభుత్వం వాస్తవంగా ప్రజలందరికీ మీ ప్రభుత్వం పై విసిగి చెంది ఉన్నారు . ఇప్పటికిప్పుడు ఎలక్షన్ పెట్టినా కూడా ప్రభుత్వానికి ప్రజలందరూ బుద్ధి చెప్తారని మీ దుర్మర్గపుచర్యలను వ్యతిరేకిస్తూ, ఖండిస్తున్నా అన్నారు.

# పాకిస్తాన్ పై భారత్ జరిపిన సైనిక చర్య ని సమర్ధిస్తూ ఏపిఎంపిఏ ఆధ్వర్యంలో ర్యాలీ



**మైలవరంమే 12 (వార్తాప్రభ) :** పెహల్గామ్ ఉగ్రదాడిలో ఘటనలో అసువులు బాసిన పౌరులకు బాసటగా నిలుస్తూ భారతదేశ సైన్యం పాకిస్తాన్ పై (ఆపరేషన్ సింధూర్) జరిపిన సైనిక చర్య ని సమర్ధిస్తూ, సైనికులు చూపిన ధైర్య సాహసాలను కొనియాడుతూ ఎన్టీఆర్ జిల్లా మైలవరం పట్టణంలో ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఏపిఎంపిఏ) యూనియన్ మైలవరం శాఖ ఆధ్వర్యంలో లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఎన్.సి.సి, ఎన్.ఎస్.ఎస్ యూనిట్ వారి అనుసంధానంతో స్థానిక బస్టాండ్ నుంచి పంచాయతీ కార్యాలయం వరకు సమైక్యతా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సంస్థలు, ప్రవేటు స్కూల్స్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపారులు తూనికలు కొలతల శాఖ సూచనలు పాటించాలి

## లీగల్ మెట్రోలజీ డిప్యూటీ కంట్రోలర్ జనార్ధన్ రావు



**కాకినాడ, మే 12 (వార్తాప్రభ) :** ఈ నెల 20న ప్రపంచ తూనికలు కొలతల శాఖ దినోత్సవం సందర్భంగా 8 నుండి 20వ తేదీ వరకూ జరుగు వారోత్సవాలు సందర్భంగా కాకినాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, కిరాణా జనరల్ స్టోర్స్ ,చిరు వ్యాపారుల సమావేశంలో డిసీఎల్ జనార్ధన రావు ప్రసంగించారు. ఈ సమావేశానికి వచ్చిన కాకినాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు పూర్ణ చంద్రరావు, సాయి ఇతర వ్యాపారుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జనార్ధన్ రావు మాట్లాడుతూ వ్యాపారులు తప్పనిసరిగా తూనికలు కొలతల మిషన్ సరిగా పని చేస్తోందా అని చెక్ చేసుకోవాలని ప్రతి ఏటా సీల్ వేసి సరిచూసుకోవాలన్నారు. అందుకు తమ అసిస్టెంటు కంట్రోలర్ సలీం ఇతర సిబ్బంది అందుబాటులో ఉంటారని చెప్పారు. అసిస్టెంటు కంట్రోలర్ సలీం మాట్లాడుతూ వ్యాపారులు తూకం, ఎంఆర్పీ రేట్లు ప్యాకింగ్ సరిగా చూసుకోవాలని మోసాలకు తావు లేకుండా ప్రతీ ఒక్కరికీ అవగాహన రావాలి అని చెప్పారు. ఈ వారోత్సవాలలో భాగంగా ప్రతి అవగాహన సదస్సుకు వినియోగ దారుల సమాఖ్య జాయింట్ సెక్రటరీ డీసిపిసి మెంబర్ కొమ్మూరి శ్రీనివాసరావు వచ్చి వినియోగ దారుల వ్యాపారుల మధ్య సమస్యలు మోసాలపై లీగల్ మెట్రోలజీ అధికారుల, సిబ్బంది అవగాహన సదస్సులు ఎంతో మందికి ఉపయోగ పడుతున్నాయని చెప్పారు. కాకినాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు కిరాణా,జనరల్ షాపు వర్తకులకు తాము తమ సిబ్బంది అందుబాటులో ఉన్నామని డిసీఎల్ జనార్ధన రావు చెప్పారు

# ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న కల్వర్టు



**పెనుగంచిప్రోలు, మే 12 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు చెరువు అలుగు వద్ద ఆర్ అండ్ బీ రహదారిపై లో లెవల్ కల్వర్టు నిర్మాణం పూర్తికావ డంతో వాహనదారుల కష్టాలు తీరనున్నాయి. గతంలో ఉన్న కల్వర్టు శిథిల మైంది. దీనికి తోడు గతేడాది సెప్టెంబర్ లో వచ్చిన భారీ వర్షాలు, వరదలకు అది పూర్తిగా కొట్టుకుపోవడంతో ఈ మార్గంలో రాకపోకలు ఆగిపోయాయి. ఈ క్రమంలో స్థానిక టీ డి పి కూటమి నాయకులు చింతల వెంకట సీతారామయ్య దానికి తాత్కాలిక మరమ్మతులు చేయించారు. సమస్యను ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్యకు విన్నవించడంతో కొత్త లోలెవల్ కల్వర్టు నిర్మాణానికి రూ.కోటి నిధులు మంజూరుకు కృషి చేశారు. రెండు నెలల క్రితం పనులు మొదలెట్టిన కాంట్రాక్టర్ శరవేగంగా వాటిని చేపట్టారు. దీనికి ఇరువైపులా ఉన్న రోడ్డుకు అనుసంధానం చేస్తు తారుతో నిర్మాణ పనులు పూర్తి చేశారు. మరో వారం రోజుల పాటు నీటితో తడిపిన తర్వాత వంతెనపై రాకపోకలను పునరుద్ధరిస్తామని అధికారులు తెలిపారు.

# అన్నప్రసాద వితరణ పై సంతోషం వ్యక్తం చేస్తున్న పలువురు భక్తులు



**పెనుగంచిప్రోలు, మే 12 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయంలో నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణపై పలువురు భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఆలయంలోని బేడా మండపంలో నిర్వహిస్తున్న ఈ అన్నదాన వితరణ గతంలో కొంతమంది భక్తులు కూర్చుని, మరి కొంతమంది భక్తులు నిలబడి అన్నప్రసాదాన్ని స్వీకరించేవారు. దీంతో పిల్లాపాపలతో వచ్చిన వారు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యేవారు.కానీ ఆలయ కార్యనిర్వహణాధికారి గా భూపతిరాజు వెంకట సత్య నాగ కిషోర్ కుమార్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆలయంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఆలయానికి వచ్చే ప్రతి భక్తున్ని విఐపి గానే గౌరవించాలనే సంకల్పంతో అన్న ప్రసాద వితరణ కేంద్రం వద్ద కుర్చీలు, బల్లలు ఏర్పాటు చేశారు. అలాగే ఎటువంటి తోపులాటలు జరగకుండా ప్రత్యేక బందోబస్తు కూడా ఏర్పాటు చేశారు. ఇప్పుడు ప్రతి భక్తుడు విఐపి గానే సేవలు పొందుతూ పిల్లాపాపలతో కలిసి అన్న ప్రసాదాన్ని స్వీకరిస్తున్నారు. అలాగే ఆలయ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న కార్యనిర్వాహణాధికారి కిషోర్ కుమార్ ను పలువురు భక్తులు అభినందనలతో కూడిన కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188